




# విజయభాను






విశాఖపట్నం, బుధవారం 05-07-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 233 పేజీలు : 08 వెల : 1 రూపాయి


# చిత్తూరు డెయిరీకి సీఎం జగన్ శంకుస్థాపన

## 2024 ఏప్రిల్ నాటికి ఉత్పత్తి ప్రారంభించే లక్ష్యంతో డెయిరీ కార్యాచరణ

## మళ్లీ కుప్పం ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు రెడీ

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్



చిత్తూరు (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్తూరులో పర్యటించారు. రూ. 385 కోట్లతో చేపడుతున్న చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం చిత్తూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఫొటో సెషన్, ఎగ్జిబిషన్ పరిశీలించారు. సీఎంసీ ఆసుపత్రి ఆవరణలో 300 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2024 ఏప్రిల్ నాటికి ఉత్పత్తి ప్రారంభించే లక్ష్యంతో డెయిరీ కార్యాచరణ సిద్ధమైంది. ఈ డెయిరీ పునరుద్ధరణ ద్వారా ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 2 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అలాగే 25 లక్షల మంది పాడి రైతులకు లబ్ధి చేకూరనుంది. చంద్రబాబు హెరిటేజ్ డెయిరీ కోసం.. చిత్తూరు డెయిరీని కుట్రపూరితంగా మూసేశారని ముఖ్యమంత్రి జగన్ మండిపడ్డారు. తన స్వార్థం కోసం చంద్రబాబు సొంత జిల్లా రైతులనే నిలువునా ముంచేశారని.. ఎలాంటి నోటీస్ ఇవ్వకుండానే చిత్తూరు డెయిరీని మూసేశారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం.. మూతపడిన చిత్తూరు డెయిరీని తెరిపిస్తున్నామన్నారు. చంద్రబాబు చంద్రగిరిలో గెలవలేనిని కుప్పం వలస వెళ్లారని ఎద్దేవా చేశారు జగన్. చంద్రబాబు గురించి అర్థం చేసుకున్న కుప్పం ప్రజలు కూడా బైబై బాబు అంటున్నారని.. మళ్లీ కుప్పం ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు రెడీ అవుతున్నారన్నారు. ఈ 75 ఏళ్ల ముసలాయన

తరువాయి 2లో..




# అల్లూరి పోరాటం, దేశభక్తి అసమానమైనది

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



హైదరాబాద్, (విజయభాను న్యూస్) : మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం, దేశ భక్తి అసమానమైనదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ద్రౌపది ముర్ము మాట్లాడుతూ... "నేతాజీ పోరాటం వలే అల్లూరి సీతారామరాజు పోరాటం కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపింది. మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకు భద్రంగా అందించాలి. అల్లూరి ఒక ప్రత్యేకమైన యుద్ధ నైపుణ్యంతో ఆంగ్లేయులపై పోరాటం చేశారు" అని రాష్ట్రపతి వివరించారు.

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి 30 అడుగుల కాంస్య విగ్రహం, స్మృతి వనాన్ని హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి వర్చువల్‌గా ప్రారంభించారు.

# ఆంధ్రప్రదేశ్ బీజేపీ కొత్త అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురంధేశ్వరీ

## తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా జి.కిషన్ రెడ్డి



ఢిల్లీ: ఎన్నికల వ్యూహంలో భాగంగా.. భారతీయ జనతా పార్టీ పలు రాష్ట్రాల పార్టీ చీఫ్‌లను మార్చేస్తూ మంగళవారం కీలక నిర్ణయం ప్రకటించింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి.. తెలంగాణకు కొత్తగా జి. కిషన్‌రెడ్డిని, అలాగే ఆంధ్రప్రదేశ్‌కు దగ్గుబాటి పురంధేశ్వరిని బీజేపీ కొత్త చీఫ్‌గా నియమిస్తూ ఒక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్‌గా ఈటల రాజేందర్‌ను నియమించింది. అలాగే.. బీజేపీ జాతీయ కార్యవర్గంలోకి మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని సైతం తీసుకుంది. కేంద్ర మంత్రులు భూపేంద్ర యాదవ్, షెకావత్‌తో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమావేశం అయిన అనంతరం.. పలు రాష్ట్ర అధ్యక్షులను ఖరారు చేశారు. అలాగే.. పంజాబ్ బీజేపీ అధ్యక్షుడిగా సునీల్ జక్కడ్ పేరును ప్రకటించారు. కిందటి ఏడాది మేలో ఈయన కాంగ్రెస్ నుంచి బీజేపీకి జంప్ కొట్టారు. పంజాబ్‌లో జాతీయవాదం, ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకే తాను పార్టీ

తరువాయి 2లో..

# ప్రపంచానికి ప్రేమను పంచిన మహనీయుడు సత్యసాయి : మోదీ



పుట్టపర్తి: ప్రపంచానికి ప్రేమను పంచిన మహనీయుడు సత్యసాయి బాబా అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పుట్టపర్తిలోని ప్రశాంతి నిలయంలో సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కోట్లమందికి సత్యసాయిబాబా ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రపంచానికి ఆయన సేవా మార్గాన్ని చాటిచెప్పారని గుర్తు చేశారు. పుట్టపర్తి పుణ్యక్షేత్రాన్ని సందర్శించడం ఒక గొప్ప అనుభూతి అని చెప్పారు.

"సత్యసాయి బాబా ఆశీస్సులు మాపై ఎప్పుడూ ఉంటాయి. ప్రేమ అనే రెండు అక్షరాల్లోనే అనంతమైన శక్తి ఇమిడి ఉంది. ప్రపంచానికి ప్రేమను పంచిన మహనీయుడు సత్యసాయి. ప్రేమించండి.. ప్రేమను పంచండంటూ ఆయన ప్రేమ సందేశమిచ్చారు. సత్యసాయి తన జీవితాన్ని పేదలకు అంకితం చేసిన తీరు ఆదర్శనీయం.

సేవాభావమే జీవన విధానంగా మార్చుకున్నారు. మానవ సేవే మాధవ సేవని గుర్తించి జీవించాలి. కరుణ, ప్రేమరసంతో ఎంతోమందిని ఆయన అక్కున చేర్చుకున్నారు. సత్యసాయిబాబా ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటున్నాను. భారత్.. ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలను సృష్టిస్తోంది. పుట్టపర్తిలోనూ అన్ని కార్యకలాపాలు డిజిటల్ రూపంలోకి మారాలి" అని మోదీ ఆకాంక్షించారు.

# విప్లవ వీరుడు అల్లూరే మనకు స్ఫూర్తి

## - వైఎస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



తాడేపల్లి (విజయభాను న్యూస్): విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు మనకు స్ఫూర్తి అని ఎంపీ (రాజ్యసభ) విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కోఆర్డినేటర్, జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి, పార్టీ నేతలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, డొక్కా మాణిక్యవరప్రసాద్, లేళ్ళ అప్పిరెడ్డి, వరదు కల్యాణి తదితరులు అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా, ఆదివాసీల హక్కులకోసం పోరాడిన విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు. ఆయన చేసిన పోరాటం చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించాలి. ఇంతటి ఘనచరిత కల్గిన స్వాతంత్ర్య సమర యోధుడు అల్లూరిని తరతరాలవారు స్మరించుకునేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక

తరువాయి 2లో..






## తెలుగు వారి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న

# మహానుభావుడు అల్లూరి సీతారామరాజు



### డా. ఎ. మల్లిఖార్జున, జిల్లా కలక్టర్

### ఘనంగా మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126 జయంతి వేడుకలు

**విశాఖపట్నం (విజయభాను న్యూస్) :** తెలుగు వారి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహానుభావుడు అల్లూరి సీతారామరాజని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున అన్నారు. మంగళవారం ఉదయం స్వాతంత్ర్య సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఆయన జన్మస్థలం పాండ్రంగి లో ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి భీమిలి శాసన సభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పాండ్రంగి లో జన్మించారని, అటు వంటి ప్రాంతంలో మనమందరం ఉండడం అదృష్ట మని అన్నారు. అల్లూరి సీతారామరాజు 27 సంవత్సరాల వయసులో ఎన్నో ప్రదేశాలు తిరిగి ఎంతో విజ్ఞానాన్ని సంపాదించి స్వాతంత్ర ఉద్యమంలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారాని తెలిపారు. స్వాతంత్రం కోసం పోరాటం చేస్తూ ఉద్యమంలోనే మరణించిన మహెూన్నత

తరువాయి 2లో..

## నగరంలో జివిఎంసి కమిషనర్ సుడిగాలి పర్యటన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ మంగళవారం నగరంలో దత్తయిలాండ్, బీచ్ రోడ్ లోని స్విమ్మింగ్ పూల్, ఎంవిపి, హనుమంతవాక జంక్షన్, హెచ్.బి. కాలనీ, ఎన్జీవోస్ కాలనీ, మురళి నగర్, మ్యారియట్ హొటల్ తదితర ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ నగరంలో దత్తయిలాండ్ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు.

బీచ్ రోడ్ లోని స్విమ్మింగ్ పూల్ ను సందర్శించి పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. తదుపరి గిరి ప్రదక్షిణ రోడ్లను పరిశీలించి పారిశుద్ధ పనులు వేగవంతం చేయాలని రోడ్లపై పేపర్ ప్లేట్లు అతుక్కుని ఉన్నాయని వాటిని నీటితో తడిపి హెయిర్ ప్రెషర్ తో తొలగించి మునుపటి రోడ్డు వల్లే ఆకర్షణీయంగా ఉండే విధంగా చూడాలని జోనల్ కమిషనర్లను ఆదేశించారు.

## అల్లూరి జీవితంపై డాక్యుమెంటరీ ఆవిష్కరణ



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** అల్లూరి సీతారామరాజు జీవితంపై విశ్రాంత పోలీసు ఉన్నతాధికారి కె.సత్యనారాయణ తయారు చేసిన డాక్యుమెంటరీని ఏయూ వీసీ కార్యాలయంలో ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రీసెర్చ్(ఐసిసిఆర్) డైరెక్టర్ జనరల్ కుమార్ తుహిన్ ప్రారంభించారు. అల్లూరి సీతారామరాజు జీవితంలో జరిగిన వివిధ సంఘటనలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి, వీటిని అందరికీ అందుబాటులో ఉంచే విధంగా సత్యనారాయణ దీనిని తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎన్.నాగేశ్వర రావు, ఆచార్య ఇ.ఎన్ ధనుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ కళాశాల విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు



ఆంధ్రవిశ్వవిద్యాలయం **(విజయభాను న్యూస్) :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇంజనీరింగ్ విద్యార్థులతో సమానంగా వీరికి భారీ వేతనాలతో సాఫ్ట్వేర్ ఉద్యోగాల కల్పన సాకారం అవుతోంది. ఏయూ స్టాటస్టిక్స్ విభాగానికి చెందిన 5, ఏయూలో కెమికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన ఒక విద్యార్థికి ది డిజిఫాక్ సంస్థలోసాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా ఉద్యోగాలు లభించాయి. వీరికి ప్రారంభంలోనే వార్షిక వేతనంగా రూ 4 లక్షలు అందిస్తున్నారు. మంగళవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు నియామక పత్రాలను డిజిఫాక్ సంస్థ నిర్వాహకులు అమల్ రాజ్ నియామపత్రాలు అందజేశారు. ఏయూ విద్యార్థులకు అవసర మైన శిక్షణ అందించి, ఉద్యోగాల కల్పన చేస్తున్న డిజిఫాక్ సంస్థ కృషిని వీసీ ప్రసాద రెడ్డి ఈ సందర్భంగా అభినం దించారు. భవిష్యత్తులో మరింత ఎక్కువ మందికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా పనిచేయాలని డిజిఫాక్ సంస్థ నిర్వాహకులకు వీసీ సూచించారు.

## స్వతంత్ర సంగ్రామంలో అల్లూరి పాత్ర అనిర్వచనీయం

**- 14వ వార్డులో ఘనంగా అల్లూరి 126వ జయంతి వేడుకలు**



సీతమ్మధార (విజయబాను న్యూస్) : స్వతంత్ర పోరాట విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా సీతమ్మదార జంక్షన్ లో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు మరియు క్షత్రియ పెద్దలు పాల్గొని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పులమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ స్వతంత్ర పోరాట సంగ్రామంలో విప్లవ వీరునిగా పేరుందిన అల్లూరి సీతారామరాజు పోరాటం



అని నిర్వచనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక 14 వ వార్డ్ కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు, క్షత్రియ సంక్షేమ సమితి విశాఖపట్నం

చైర్మన్ ఏం.ఎస్.ఎన్ రాజు, వైస్ ప్రెసిడెంట్ అల్లూరి బుల్లిబాబు, కోడూరు పాడు శ్రీను, సెక్రటరీ డీఏస్పీ వర్మ, ఎంవీపీ కృష్ణంరాజు, హరివర్మ, గాదిరాజు నాగరాజు, మెంబర్లు శ్రీనివాస రాజు, సెక్యూరిటీ శ్రీనివాసరాజు, రాజం రాజు, ట్రెజరర్ శ్రీహరిరాజు మరియు ఉత్తర నియోజకవర్గం లో ఉన్న కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, స్థానికు లు పాల్గొన్నారు.

## చిత్తూరు డెయిరీకి సీఎం జగన్ శంకుస్థాపన

కుప్పంలో ఇల్లు కట్టుకుంటున్నానని డ్రామా చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

చంద్రబాబు హయాంలో అతిపెద్ద చిత్తూరు డెయిరీ దోపిడీకి గురైందని. చిత్తూరు డెయిరీ నష్టాల్లో ఉంటే హెరిటేజ్ డెయిరీ లాభాల్లోకి వెళ్లడం ఆశ్చర్యం కలిగిందన్నారు. పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం హామీ నెరవేర్చామని.. రూ.182 కోట్ల బకాయిలను తీర్చి డెయిరీ రీఓపెన్ చేస్తున్నామన్నారు. అమూల్ రూ.325 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది అన్నారు. ఈ డెయిరీ ద్వారా చిత్తూరుతో పాటు రాయలసీమ, నెల్లూరు జిల్లాల రైతులకు మేలు జరుగుతుందన్నారు సీఎం. అమూల్ రాక ముందు లీటర్ గేదె పాల ధర రూ.67 ఉంటే.. అమూల్ వచ్చాక లీటర్ గేదె పాల ధర 89 రూపాయల 76 పైసలకు పెరిగిందన్నారు. ఆవుపాల ధర కూడా భారీగా పెరిగిందన్నారు.

వారాహి లారీ ఎక్కి నోటికొచ్చినట్లు మాట్లాడలేను.. వైఎస్ జగన్ ఘాటు విమర్శలు

చంద్రబాబు గతంలో 54 ప్రభుత్వ రంగ, సహకార రంగ సంస్థలను అమ్మేశారని.. తన మనుషులకు తక్కువ ధరకు సంస్థలను కట్టబెట్టేశారని ధ్వజమెత్తారు. మామకు వెన్నుపోటు పొడిచిన సంగతి ఇప్పటి తరానికి తెలియదని చంద్రబాబు నమ్మకమని.. తన ముదుపుల కోసం ప్రభుత్వ సంస్థలను అమ్మేసే చరిత్ర చంద్రబాబుది అని మండిపడ్డారు.

పప్పు బెల్లాల కోసం అన్నీ చంద్రబాబు తన వారికి కట్టబెట్టారని.. చంద్రబాబు మంచిని నమ్ముకోకుండా మోసాని నమ్ముకున్నారన్నారు. తోడేళ్లు అన్నీ ఏకమవుతున్నాయని.. విష ప్రచారాన్ని నమ్మొద్దన్నారు. చంద్రబాబు వెన్నుపోటు వీరుడు.. పవన్ ప్యాకేజీ శూరుడు అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పుడు పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధం జరుగుతోందన్నారు. వెల్లూరు మెడికల్ కాలేజ్ రాకుండా చంద్రబాబు అడ్డుకున్నారని.. వెల్లూరు మెడికల్ కాలేజీ నిర్మాణానికి ఈ ప్రభుత్వం పునాది వేసిందన్నారు. చిత్తూరు జిల్లాకు చంద్రబాబు చేసిన మేలు ఒక్కటి కూడా లేదన్నారు.

చిత్తూరు డెయిరీని తొలి దశలో లక్ష టన్నుల సామర్థ్యంతో మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతున్నారు. ఈ యూనిట్ ద్వారా పాలు, పెరుగు, వెన్న, పన్నీర్, మజ్జిగను ఉత్పత్తి చేయనున్నారు. మలిదశలో రూ. 150 కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఐస్‌క్రీం ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తారు. ఆ తర్వాత దశల వారీగా పాల కర్మాగారం, వెన్న, పాలపొడి, చీజ్, పన్నీర్, యోగర్ట్, స్వీట్లు తయారీ విభాగాలతో పాటు అల్ట్రా హై ట్రీట్‌మెంట్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నారు.

## ఆంధ్రప్రదేశ్ బీజేపీ కొత్త అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురంధేశ్వరి

## తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా జి.కిషన్ రెడ్డి

మారానంటూ ఆ టైంలో ప్రకటించుకున్నారాయన. ఇక.. జారండ్ బీజేపీ చీఫ్‌గా బాబూలాల్ మారాండి పేర్లను ప్రకటించారు. జార?ండ్ తొలి ముఖ్యమంత్రి. ప్రస్తుతం అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా కొనసాగుతున్నారాయన.

కిషన్ రెడ్డి గురించి..

జి.కిషన్ రెడ్డి బీజేపీలో సీనియర్ నాయకుడు. 1964లో రంగారెడ్డి జిల్లా తిమ్మాపురం గ్రామంలో జన్మించిన కిషన్ రెడ్డి సాధారణ కార్యకర్తగా పార్టీలో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. గతంలో ఉమ్మడి రాష్ట్రానికి బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. మూడు దశాబ్దాల కింద అమెరికాకు వెళ్లిన బీజేపీ టీంలో కిషన్ రెడ్డి ఒకరు. అదే బృందంలో నేటి ప్రధాని నరేంద్ర మోదీ ఉండడం విశేషం.

## విప్లవ వీరుడు అల్లూరే మనకు స్ఫూర్తి

జిల్లాకు ఆయన పేరు పెట్టడం జరిగింది. అల్లూరి స్ఫూర్తితో, ఆదివాసీల హక్కుల్ని కాపాడటంలోనూ, వారికి అన్నిరకాలుగా అండదండలు అందించడంలో మన ప్రభుత్వం ముందుంది. గిరిజనులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశాం. వారి ఆధీనంలోని పోడు భూముల వ్యవసాయాన్ని ఎవరూ ఆటంకపరచకుండా వ్యవసాయ పట్టాల్ని ఇచ్చాం. గిరిజనుల హక్కుల పరిరక్షణకు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. అల్లూరి గారిలాంటి కారణజన్ములు చాలా అరుదుగా పుడతారు. అలాంటివారిని స్మరించుకోవడం మన అదృష్టమని చెబుతూ.. వారికి ఘనమైన నివాళులర్పిస్తున్నాను.

పార్టీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశచరిత్రలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరు వింటేనే ప్రతి ఒక్కరిలో పోరాట స్ఫూర్తి రగులుతుంది. బ్రిటీష పాలకులను ఎదిరించి పోరాడిన వీరుడు, యోధుడు మన అల్లూరి. ఈ సందర్భంగా అల్లూరి గారికి ఘనమైన నివాళు లర్పిస్తున్నాను.మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ అక్షరజ్ఞానం తెలియని అటవీజనాన్ని కూడా స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొనేలా చేసిన మహాపురుషుడు అల్లూరి. తెలుగువారి చరిత్రలో అల్లూరి త్యాగానికి ప్రత్యేకస్థానం ఉందన్నారు. ఎమ్మెల్సీ వరదు కల్యాణి మాట్లాడుతూ అల్లూరి ని స్ఫూర్తిగా తీసుకుని గిరిజనుల సంక్షేమంపై జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పేందుకు గర్విస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందింగం సురేశ్, ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, పార్టీ ఎస్టీ విభాగ అధ్యక్షుడు హనుమంతు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న

## మహానుభావుడు అల్లూరి సీతారామరాజు

వ్యక్తిగా కొనియాడారు. అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర యువకులకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా రాష్ట్రంలోనూ ఆయనకి ఘనమైన నివాళులు అర్పిస్తున్నారని తెలియజేశారు. అల్లూరి నడిచిన బాట ఆయన చేసిన ఉద్యమం భావితరాలకు దిక్సూచిగా ఉపయోగపడతాయని అన్నారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని మన సమస్యల నుండి బయట పడాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. పాంద్రంగిలో

మ్యూజియం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పాంద్రంగి ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఎందరో గొప్ప గొప్ప మేధావులను మన తెలుగు నేల కన్నదని తెలియజేశారు.

అల్లూరి సీతారామరాజు పుట్టింది పాంద్రంగి లోను, పెరిగింది భీమవరంలో అయినా గిరిజనుల సమస్యలపై పోరాటం చేశారని తెలిపారు. అల్లూరి జీవిత చరిత్ర యువతకు ఎంతో ఆదర్శమని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎం పీ డీ ఓ యమ్. విజయకుమార్, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, యమ్ పీ పీ కె.రాంబాబు, జడ్పిటిసిలు ఎస్ గిరిబాబు, జి వెంకటప్పడు, కోరాడ వెంకటరావు, ఎంపీటీసీపీ నారాయణమ్మ, పి ఝాన్సీ సర్పంచ్ , తాసిల్దార్ టి శ్రీవల్లి, జిల్లా అధికారులు, మరియు పాంద్రంగి గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య సంగ్రామ సమర భేరి అల్లూరి

**- వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఉప్పలపాటి శుభ**




మాధవధార (విజయభాను న్యూస్) :తెలుగు వాడి పౌరుషం, భారత స్వాతంత్ర్య సంగ్రామ మహోజ్వల సమరభేరి అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా మంగళవారం మాధవధార ఈస్ట్ పార్క్ లోని విప్లవజ్యోతి అల్లూరి విగ్రహానికి వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ ఉప్పలపాటి శుభ, వాకర్స్ ఇంటర్నేషనల్ కార్యదర్శి కె. ద్వారకానాథ్, యూత్ చైర్‌పర్సన్ చింతలపాటి వంశీకృష్ణ వర్మ, కేబినెట్ కార్యదర్శి సి హెచ్. జ్యోతి, ఎడిటర్ సి హెచ్.పద్మావతి, పిఆర్ఒ కె. మాధవి,వాకర్స్ హెల్త్ క్లబ్ అధ్యక్షులు సి హెచ్. శ్రీనివాస రాజు, విగ్రహదాత ఎ ఎస్ ఆర్ పి వి సూర్యనారాయన రాజు తదితరులు అల్లూరికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఉప్పలపాటి శుభ మాట్లాడుతూ ఆనాడు భారత స్వాతంత్ర్య సంగ్రామ పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర అమోఘమని, బ్రిటిష్ వారి గుండెల్లో సింహస్వప్నమై అగ్గిపిడుగై , మన్యం ప్రజల హక్కుల కోసం పోరాడి, మన్యంవీరుడిగా ఖ్యాతిగాంచి, వారి శ్రేయస్సు కోసమే ప్రాణత్యాగం చేసి ఆంధ్ర రాష్ట్ర కీర్తి, ప్రతిష్టలను ప్రపంచం నలుదిశలా వ్యాప్తి చేసిన అల్లూరి తెలుగువారి ఆత్మ గౌరవానికి, పౌరుషానికి ప్రతీకని పేర్కొన్నారు.

# అల్లూరి పోరాట స్ఫూర్తితో పభుత్వ ఉద్యోగాల భర్తీకై ఉద్యమిస్తాం'



గాజువాక (విజయభాను న్యూస్) : అఖిల భారత యువజన సమాఖ్య గాజువాక కమిటీ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి సందర్భంగా మంగళవారం అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందృంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కెంగువ అచ్యుత్ రావు మాట్లాడుతూ.. మన్యం విప్లవ వీరుడు, విప్లవ ధ్రువతార, బ్రిటిష్ సామ్రాజ్యవాదులు సింహ స్వప్నం యుక్త వయస్సులోనే ప్రాణాలు అర్పించి పోరాట యోధుడిగా చరిత్ర పుటల్లో నిలిచిన ఘనత అల్లూరికి సొంతమని కొని యాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమాఖ్య గాజువాక కమిటీ ప్రతినిధులు హాజరయ్యారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుగా పురంధేశ్వరి నియామకం పట్ల హర్షం



కాకినాడ (విజయభాను న్యూస్) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుగా దగ్గుబాటి పురందేశ్వరి నియామకం పట్ల కాకినాడ నగరానికి చెందిన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పురంధేశ్వరి నాయకత్వంలో రాష్ట్రంలో బిజెపి 2024 ఎన్నికల గెలుపే లక్ష్యంగా పని చేస్తామని వారు చెప్పారు. పురందేశ్వరి చేస్తున్న సమస్యలపై రాష్ట్ర పిలుపునుసరించి తాము క్షేత్రస్థాయిలో వివిధ రకాలుగా ప్రజల్లో పర్యటన చేస్తామని చెప్పారు. పురందేశ్వరికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర మీడియా విభాగ అధికార ప్రతినిధి యెనిమిరెడ్డి మాలకొండయ్య, బిజెపి కాకినాడ సిటీ మాజీ అధ్యక్షుడు చిట్నీడి శ్రీనివాస్, నాయకులు గట్టి సత్యనారాయణ, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, తుమ్మల పద్మజ, వేటుకూరి సూర్యనారాయణ రాజు, పైడా కృష్ణమోహన్, కవికొండల భీమ శేఖర్, రంబాల వెంకటేశ్వరరావు, చక్క రమేష్, దొడ్డ వీరేంద్ర తదితరులు ఉన్నారు.

# డిసిఆర్ సేవా రథం ప్రారంభం



భీమునిపట్నం : విజయభాను న్యూస్ : భీమిలి, తగరపువలస ప్రాంతాలలో ప్రజలకి సేవలందించే నిమిత్తం దుర్గా శేఖర్ సేవారథం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎల్ కె వి రంగారావు అన్నారు.మంగళవారం సన్ స్కూల్ ఆవరణలో భీమిలి నీడి వెల్ఫేర్ ఆధ్వర్యంలో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ సారథ్యంలో దుర్గా శేఖర్ స్వంత నిధులతో ఎనిమిది లక్షల రూపాయల విలువైన డిసిఆర్ సేవారథం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై. డిసిఆర్ సేవారథాన్ని ప్రారంభిస్తూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని చేస్తున్న భీమిలి నీడి వెల్ఫేర్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీలను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేయాలని కోరారు. డిసిఆర్ సేవారథం దాత దుర్గా శేఖర్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల స్ఫూర్తితో, కుటుంబ సభ్యుల సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలను చేస్తున్నట్టు చెప్పారు. తనకు అవకాశం ఉన్నంత వరకూ సమాజానికి సేవ చేస్తానని చెప్పారు. భీమిలి నీడి వెల్ఫేర్ అధ్యక్షులు కైతపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా సేవారథాన్ని అందజేసిన దుర్గా శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

భీమిలి నీడి వెల్ఫేర్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డి సి ఆర్ సేవారథం ద్వారా ఫంక్షన్లలో మిగిలిపోయిన ఆహారాన్ని. పేద వారికి అందజేయడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి చేరవేయడానికి కూడా ఉపయోగిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో దుర్గా శేఖర్ ను శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రంతో సన్మానించార.వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ ఎన్ ఎల్ రావు, రాజేటి బసవ కృష్ణ మూర్తి ఆదిత్య ముమ్మిడిశెట్టి, సన్నీ కాళ్ళ, సూర్య శ్రీనివాస్ ముసునూరి, అడిదం కిషోర్, ఎస్ రమణ ప్రసాద్, సతీష్, సురేష్ కుమార్ కాకర, శివ, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆశాకిరణం అల్లూరి
### టీడీసీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజ

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, రవి అస్తమించని పోరాట పటిమతో ఆంగ్లేయుల గుండెల్లో భయంకరమైన వాతావరణాన్ని సృష్టించిన విప్లవజ్యోతి, మన్యం వీరుడు మన అల్లూరి సీతారామ రాజు అని టి డి పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురష్కరించుకొని భీమిలి జోన్ 3వ వార్డు టి డి పి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గంటా నూకరాజు, ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండలు అల్లూరి నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ భారతదేశాన్ని ఆక్రమించి, దేశ సంపదను దోచుకోవడమే కాకుండా, భారతీయుల్ని భానిసలుగా చేసి నానా హింసలకు గురిచేస్తున్న ఆంగ్లేయులను ఈ దేశం నుండి తరిమికొట్టాలని అలుపెరగని పోరాటం చేసిన దీరుడు అల్లూరి అని అన్నారు.ఎంతో దైర్యంను మన్యం ప్రజలకు నూరిపోసి, వారి హక్కుల సాధన కోసం ఏమి చేయాలని ఎప్పటికప్పుడు వివరిస్తుండేవారని అన్నారు. అలాంటి వీరుడు అతి చిన్నా వయస్సులో ఈ లోకం విడిచి వెళ్లిపోవడం భారతీయులకు మనుగడ పడలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, గొలగాని నరేంద్రకుమార్, సంకురుభుక్త జోగారావు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, వియ్యపు పోతురాజు, జల గడుగుల మురళి, అప్పికొండ నర్సింగరావు, వాసుపల్లి వంశీ, దౌలపల్లి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## హిందీ పరీక్షలకు ఈనెల 15 వరకు అపరాధ రుసుం లేకుండా చెల్లించవచ్చు

భీమునిపట్నం : విజయభాను న్యూస్ : దక్షిణభారత హిందీ ప్రచారసభ చెన్నై ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9,10 నిర్వహించచున్న హిందీ పరీక్షలకు ఎటువంటి అపరాధరుసుం లేకుండా ఈనెల 15 వరకు చెల్లించవచ్చునీ ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ కృష్ణారావు తెలిపారు. అంతేకాకుండా ఈ పరీక్షలన్నింటికీ ఆదర్శ హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా తరగతులు ప్రతీ ఆదివారం,సెలవు దినాలలో నిర్వహించ నున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 8985647419 నంబర్ ను సంప్రదించాలనీ ఆయన కోరారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు 126 జయంతి ఉత్సవాలు...
### పాల్గొన్న అఖిల భారత క్షత్రియ మహాసభ సభ్యులు..

కాకినాడ రూరల్..(విజయభాను న్యూస్) : స్థానిక నాగమల్లి తోట జంక్షన్ లో ఉన్న సీతారామరాజు విగ్రహానికి 126 వ జయంతి వేడుకలను అఖిల భారత క్షత్రియ మహాసభ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ బుద్ధ రాజు త్రిమూర్తులు రాజు మరియు స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రామ్ మంతెన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ వద్ద అల్లూరి సీత రామరాజు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుద్ధరాజు త్రిమూర్తుల రాజు మాట్లాడుతూ స్వతంత్ర పోరాట సమయంలో బ్రిటిష్ వారికి ఎదురు నిలిచి, మన్యం ప్రజలకు అండగా నిలిచి వారి ఆరాధ్య దైవంగా నిలిచిన అల్లూరి సీతారమరాజు పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ అదర్శనియమని అన్నారు. మన్యం ప్రాంతంలో బ్రిటిష్ వారి కార్యకలాపాలను అడుకున్ని వారినీ గడ గడ లాడించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అల్లూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా జయంతి
## - పాల్గొన్న ఎంపీ జీవీఎల్
### బీచ్ రోడ్డులో వంగవీటి రంగా విగ్రహం ఏర్పాటు చేయాలి - ఎంపి జీవీఎల్



గాజువాక (విజయభాను న్యూస్) : సింహాచలంలో వున్న వంగవీటి మోహన్ రంగా విగ్రహం వద్ద అఖిల భారత కాపు సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో మంగళవారం జయంతి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిదిగా పాల్గొన్న బీజేపి ఎంపి జీవీఎల్ నరసింహారావు పూలమాల వేసి ఘణంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ పేదల పట్టాల కోసం నిరాహార దీక్ష చేసి దుండగుల చేత హత్యకు గురయిన ప్రజా నాయకులు వంగవీటి మోహన్ రంగా అని అన్నారు. ఆయన హత్య అనంతరం నలభై రోజులు కర్ఫ్యూ విదించారని,నలభై రెండు మంది ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేసారు. రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ టిఎస్ రోడ్డు విస్తరణలో బాగంగా సింహాచలం వున్న రంగా విగ్రహాన్ని తొలగిస్తే, వేరే చోట ముందుగా స్థలం కేటాయించాలని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ గాజువాక కూడలిలో రంగా విగ్రహానికి అనుమతి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు బంద్రెడ్డి రామజోగి, శ్రీనివాసరావు, శంకర రావు, బాల.రాజేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్) : జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు అన్నారు . మంగళవారం మండలంలో చోడపల్లి, చీమలాపల్లి సచివాలయంలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు అవసరమైన సేవలను అందించేందుకు ఈ కార్యక్రమం రూపొందించారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోన సంధ్య బుజ్జి , జడ్పిటిసి లాలం రాంబాబు , కో జెడ్పిటిసి నర్మాల కుమార్ , సర్పంచులు గండిబోయిన భాను వెంకట్ , సియాద్రి బుజ్జి , ఎంపీటీసీలు శనివాడ జువ్వాలనాయుడు వైసీపీ నాయకులు తోట వెంకటేష్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# భీశెట్టి రామారావు ఆశయాల సాధనే లక్ష్యం



అనకాపల్లి (విజయభాను న్యూస్) : ,శెట్టి రామారావు ఆశయాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు హనూస్ ఫిలిమ్ ఫ్యాక్టరీ సీఈవో భీశెట్టి హనుమంతురావు తెలిపారు.రైతు రాజు రామారావు చారిటబుల్ ట్రస్ట్ అధినేత భీశెట్టి రామారావు జయంతినిపురస్కరించుకొని నగరంలోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయనమాట్లాడారు. అభాగ్యుల ఆశాదీపం, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధిమా తండ్రి భీశెట్టి రామారావు పేరుగాంచారన్నారు. ఆయన 200 పైగా పేద జంటలకువివాహాలు చేశారు. అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పేదల పక్షపాతిగాఉండేవారన్నారు. ఆయన ఆశయాల సాధించేందుకు కృత నిశ్చయంతో ఉన్నానని తెలిపారు.హనూస్ ఫిలిం ఫ్యాక్టరీ ద్వారా ఎంటర్టైన్మెంట్, సెలబ్రిటీ కోఆర్డినేటర్ గాఆంధ్రప్రదేశ్ లో మొదటి స్థానంలో ఉన్నానని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఈవెంట్స్ చేశానని, వైజాగ్లో 80 శాతం షాప్స్ ఓపెనింగ్స్ హనూస్ ఫిలింఫ్యాక్టరీ ద్వారా చేశానన్నారు. జీ తెలుగు ఈవెంట్స్ కూడా చేశామన్నారు డిసెంబర్ 31 నైట్, సంక్రాంతి ఈవెంట్, దసరా ఈవెంట్ చేసేం దుకు సిద్ధపడుతున్నట్లు తెలిపారు. డ్రీమ్ ప్రాజెక్టు అయిన సినిమా నిర్మా ణం త్వరలో చేపట్ట నున్నట్లు తెలి పారు. అఖండా సినిమా ఫేమ్ కీర్తనా వర్మ మాట్లాడుతూ భీశెట్టి రామారావు జయంతివేడుకల్లో పాల్గొనేందుకు వచ్చా నన్నారు.

ఆయన జీవితం ప్రజా సేవకు అంకితం చేశారనితెలియగానే ఏదో ఆనందం ఉందని, తండ్రి ఆశయాలను హను కొన సాగిస్తానని చెప్పడంముదాహమన్నారు.బిగ్ బాస్ బ్యూటీ ఇనయా సుల్తానా మాట్లాడుతూ రామారావు జయంతి సందర్భంగా హనుకూడా సమాజ సేవలో తనవంతు పాత్ర నిర్వహిస్తానని చెప్పడం సంతోషాన్నిస్తుందన్నారు. తండ్రి బాటలో నడిచి సమాజానికి ఉపయోగపడాలని కోరారు.అనంతరం కేక్ కట్ చేసి జయంతిని ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా అల్లూరి 125 జయంతి వేడుకలు
## మండల పరిషత్ లో నివాళులు అర్పించిన ఎంపీపీ సుర్ల రాజేశ్వరి


అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజేశ్వరి

నర్సీపట్నం (విజయభాను న్యూస్) : అల్లూరి స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకొని అన్యాయంపై పోరాటానికి ముందుకు నడ వాలని నర్సీపట్నం మండల పరిషత్ అధ్యక్షు రాలు సుర్ల రాజేశ్వరి పిలుపునిచ్చారు. మంగళ వారం మండల పరిషత్ కార్యాలయంలో ఆమె అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, పరిపాలన అధికారి రమణబాబు, ఎంఈఓ 2 సత్య నాగేంద్ర, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం మండల అధికారి పాల్గొన్నారు.

# గాజువాక ఫుట్పాత్ మీద గుర్తు తెలియని మృతదేహం



గాజువాక (విజయభాను న్యూస్): పాత గాజువాక సమీపంలో ఫుట్పాత్ మీద గుర్తు తెలియని మృతదేహన్ని మంగళవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. చనిపోయిన వ్యక్తి వయసు సుమారు 50 సంవత్సరాలు ఉండొచ్చని తెలిపారు. అతని ముక్కు నుండి, తల నుండి రక్తం రావటం, చేతులు కట్టి ఉండటంతో ఎవరో హత్య చేసి ఇక్కడ పడేసి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేసారు. మృతుని వివరాలు తెలిసిన వారు గాజువాక పోలీస్ స్టేషన్కి వచ్చి సంప్రదించాలని పోలీసులు సూచించారు.

# రాజాం లో రెడ్ క్రాస్ అధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి

రాజాం (విజయభాను న్యూస్) : రాజాం అమ్మవారి కోలనిలో మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెడ్ క్రాస్ రాజాం శాఖ ఛైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహింత పెంకి చైతన్య కుమార్, తోటపల్లి ప్రాజెక్టు డి.ఎ.ఒ సరితలు అల్లూరి చిత్రపటానికి పూలమాలతో నివాళులని అర్పించారు. ఈనాటి యువత అల్లూరిని స్ఫూర్తిగా తీసుకొని నవ సమాజ స్థాపనకు కృషి చేయాలని అన్నారు.



# విజయభాను సంపాదకీయం

## చంపుకొనే ప్రేమలెందుకు?

నిజమైన ప్రేమ అజరామరమైనది. అది ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుందన్నమాట తప్పని రుజువౌతోందా? అంటే అవుననే నిరూపిస్తున్నాయి ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు.గత కొన్నాళ్లగా మనదేశంలో ప్రేమికుల చేతుల్లో ముక్కలు,ముక్కలుగా నరకబడుతున్న ప్రియురాండ్ల శరీర భాగాలు దీన్నే నిరూపిస్తున్నాయి.

నిజమైన ప్రేమ అజరామరమైనది. ది ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుందన్నమాట తప్పని రుజువౌతోందా? అంటే అవుననే నిరూపిస్తున్నాయి ప్రస్తుతం జరుగుతున్న సంఘటనలు.గత కొన్నాళ్లుగా మనదేశంలో ప్రేమికుల చేతుల్లో ముక్కలు, ముక్కలుగా నరకబడుతున్న ప్రియురాండ్ల శరీర భాగాలు దీన్నే నిరూపిస్తున్నాయి. ప్రేమ తమకు దక్కనప్పుడు త్యాగాన్ని కాదు..ద్వేషపు విషాన్ని విరజిమ్ముతున్న వైనం ఆందోళన కలిగిస్తున్నది.

గతేడాది నవంబరులో ఢిల్లీలో జరిగిన ఒక సంఘటనను గుర్తు చేసుకుందాం. శ్రద్ధావాకర్, ఆఫ్తాబ్ ఒకరినొక రు ప్రేమించుకొన్నారు. అయితే వారి కుటుంబా లు ఒప్పుకోక పోవడంతో అది పెండ్లికి దారితీయలేదు. దీంతో శ్రద్ధా వాకర్ తన తల్లిదండ్రులను కాదనుకొని తన ప్రియుడైన ఆఫ్తాబ్‌నే జీవిత సర్వస్వంగా భావించి అతనితో వెళ్లి పోయింది. నాలుగేండ్ల పాటు ఇద్దరూ సహజీవనం చేశారు. ఆ సమయంలో తనను పెండ్లి చేసుకోవాలని ఒత్తి డి తీసుకు రావడంతో పెండ్లి ఇష్టంలేని ఆఫ్తాబ్ ఆమెను వదిలించుకోవడానికి హంతకుడిగా మా రాడు. శ్రద్ధను 35 ముక్కలుగా నరికి వేర్వేరు ప్రాంతాల్లో పడేశాడు. దీనికి కొనసాగింపుగా పంజాబ్‌లో యూపీలో, బీహార్‌లో ఇలాంటి హేయమైన సంఘటనలే జరిగాయి. ఇటీవల ఢిల్లీలో మరో పదహారేండ్ల బాలికను ఆమె ప్రియుడు 34 కత్తిపోట్లతో అత్యం త కిరాతకంగా హత్య చేసిన వైనం ఆందోళన కలిగిస్తున్నది.

విఫలప్రేమలు ఇప్పటివేం కాదు..

దేవదాసు-పార్వతి, హీర్-రాంజా, సలీం-అనార్కలి. రోమియో.-జూలియట్‌ల ప్రేమకథ లు మనకు తెలిసినవే. ఈ కథల్లో పేమను త్యాగం చేసి ప్రేమ అనే పదానికి జీవం పోసిన ఉదంతాలే కనిపిస్తాయి. లేదంటే ప్రేమకోసం ఇద్దరూ తమ ప్రాణాలను త్యాగం చేసిన సందర్భాలే కనిపిస్తా యి. అదే విధంగాప్రేమలో మోసపోయి తమ ప్రేమికుల ఎడబాటును తట్టుకోలేక ఇద్దరిలో ఎవ రో ఒకరు బలవన్మరణాలకు పాల్పడిన ఘటన లూ ఉన్నాయి.

ఇక కొన్ని ప్రేమలు పరువు హత్యలకు దారి తీసిన సందర్భాలున్నాయి. తక్కువ కులం వారిని ప్రేమించారనే నేపంతో అమ్మాయి తల్లిదండ్రులు సదరు అబ్బాయినో, లేదా వారి అమ్మాయినో, మరికొన్ని సందర్భాల్లో ఇద్దరినో కడతేరుస్తున్నారు. వీటన్నింటికి భిన్నంగా ఇప్పు డు ప్రేమికులే ఉన్మాదులుగా మారుతున్నారు.ఈతరం ప్రేమికులు తమ ప్రేమ విఫలమైనప్పుడు మృగాలుగా మారుతున్నారు. తమ ప్రి యురాండ్లను ముక్కలుగా నరికి చెట్టుకో, పుట్ట కో పడేస్తున్నారు. ఇలాంటి ఘోరాలలో వారి మానసిక స్థితిని అంచనా వేసే క్రమంలో తల పండిన సైకాలజిస్ట్‌లకే వెన్నులో వణుకుపుడుతున్న సందర్భాలు లేకపోలేదు.నాలుగైదేండ్లు తమతో సహజీవనం తర్వాత ఓ మనిషి తన జీవన సహ చరిని చంపాలన్నంత కోపం ఎందుకొస్తున్నది. కొన్ని సందర్భాల్లో శరీరభాగాల్లో కొన్నింటిని ఇంట్లోనే ఉంచుకొని ఇతర పనులు చేసు కోవడమో, మరో అమ్మాయితో గడ పడమో చేస్తున్నారంటే వారి మానసిక స్థితిని అర్థం చేసు కోవచ్చు.ఈ మధ్య కాలంలో ఇలాంటి కిరాతక ప్రవృత్తి ప్రేమికుల నుంచి వివాహేతర సంబంధాల వలలో చిక్కు కున్న వారికి వ్యాపి స్తున్నది. తమ అక్రమ లైంగిక సంబం ధాలను కప్పి పుచ్చుకోవడానికి తమ జీవిత భాగస్వాములను సైతం ఆనవాళ్ళు దొరకకుండా చేస్తున్నారు. ఈ విషయంలో ఆడవారి పాత్రే ఎక్కువగా ఉండడం గమనార్హం. ఈ నేపథ్యంలో వారిలో ఈ అమానవీయ రాక్షస ప్రవృత్తిని కలిగి స్తున్నదెవరో తెలుసుకోలేక పోతే పరిస్థితులు మరింత విషమించి పోయే ప్రమాదం లేక పోలేదు.ఇలాంటి హేయ మైన నేరాల పరిశోధనలో భాగంగా సంబంధిత అధికారులు నిందితులను ఇంటరాగేట్ చేస్తున్నప్పుడు అనేక ఆందోళన కరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి.

# ఘనంగా మాధవధార గ్రామదేవత కుంచమాంబ పండగ

## అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్న భక్తులు



మాధవధార (విజయభాను న్యూస్): గ్రేటర్ విశాఖ 50 వ వార్డు మాధవధారలో కొలువైయున్న శ్రీ కుంచమాంబ అమ్మవారి మహోత్స వాలు మాధవధార గ్రామస్తులు, మాధవ యువజన సమాజం ( అడ్ హక్ కమిటీ) ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వంశపారపర్యంగా వస్తున్న కంచరాన కుటుంబ సభ్యులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ప్రముఖులు, అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు, భక్తులు దర్శించు కున్నారు. కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.



మాధవధారలు అమ్మవారిని ఘనంగా ఊరేగిస్తున్న దృశ్యం.

## విశాఖ యూత్ వింగ్ ఆధ్వర్యంలో అల్లూరి జయంతి వేడుకలు



పద్మనాభం/ పాండ్రంగి (విజయభాను న్యూస్): విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా మంగళవారం పాండ్రంగి లో విశాఖ యూత్ వింగ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాకర్లపూడి శ్రీకాంత్, కురపల్లి బాబు, యూత్ వింగ్ సభ్యులు శ్రావణ్ వర్మ, కిరణ్ వర్మ, రవీంద్ర వర్మ, శ్రీ హర్ష, వర్మ శ్రీ, డీ.వీ.ఎస్.బీ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు' చిరస్మరణీయుడు




గాజువాక (విజయభాను న్యూస్) : విప్లవ వీరుడు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని సీపీఐ పేర్కొంది.

మంగళవారం అల్లూరి సీతారామ రాజు 126 వ జయంతి ని పెద గంట్యాడ పోతిన సన్యాసిరావు భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. హక్కుల కోసం పోరాడిన యోధుడు అల్లూరి సీతారామరాజును సిపిఐ నాయకులు సత్య నారాయణ కొనియాడారు. పోలయ్య, శ్రీనివాస్, ఆనంద్, అచ్యుత, విష్ణు, మాధవ పాల్గొన్నారు.

## అల్లూరి ధైర్య సాహసాలు భారతీయులను ఉత్తేజపరిచాయి

### - ఈపిడిసిఎల్ కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకలు



సీతమ్మధార (విజయభాను న్యూస్): స్వతంత్ర పోరాటంలో తెలుగువాడైన అల్లూరి సీతారామరాజు ధైర్యసహసాలు, పోరాట ప్రతిమ దేశవ్యాప్తంగా ఉన్న దేశ భక్తులలో ఉత్తేజపరిచి సంగ్రామానికి పునాదులు వేశారని ఏపీ ఈపీడీసీఎల్ సంస్థ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వితేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించింది. మంగళవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సంస్థ చైర్మన్ %౮% మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్లు బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, ఎ.వి.వి.సూర్యప్రతాప్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఎండి పృథ్వీతేజ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోద్యమంలో అల్లూరి ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీయతా భావాన్నీ, దేశభక్తినీ పురిగొల్పాయన్నారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు అచ్చి రవికుమార్, వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, ఓ.సింహాద్రి, జె.శ్రీనివాసరావు, ఎం.రవీంద్ర, పి.శ్రీనివాస్, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చందన రూపుడు... సింహాచలేశుడు

## సంకీర్తన



దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఇక్కడ కొలువ్కై ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వ్కైశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

ఆలయ చరిత్ర-స్థల పురాణం

స్వయంభూన సింహాచల శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అదుతేమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందరాల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన న ృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ న ృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగు వేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వ్కెష?వ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ న ృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చంద నంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవ తారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వైశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్థరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసా దంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం. మిగతా సమయాల్లోనూ ఎంతో రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందరాల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.



# జగనన్న సురక్ష కార్యక్రమం ఒక అద్భుతమైన కార్యక్రమం





పరవాడ : అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానం, మరియు తానం టు (భరణి కం )గ్రామ సచివాలయంలో జగన్ అన్న సురక్ష లబ్ధిదారుల సమావేశంలో పాల్గొన్న ముఖ్యఅతిథి మాజీ జెడ్పిటిసి పరవాడ ,సబ్బవరం మండల సురక్ష పరిశీలకులు కోటాన రాము , మండల ఎంపీపీ పైల పద్మ వెంకట లక్ష్మి శ్రీనివాసరావు, జెడ్పిటిసి పిఎస్ రాజు హాజరైనారు.. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్య క్రమం ఒక అద్భుతమైన ప్రోగ్రామ్ అని కొనియాడారు..

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరావు, గ్రామ సర్పంచ్ పూజ శేఖర్ , తానం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి, ఎంపీటీసీ రొంగల సునీత,మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జెసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, తాసిల్దార్, ఈఓ ఆర్ డి,ఏ జి ఏవో, డీటీ, వి ఆర్ఓలు, పంచా యతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్సు, వాలంటీర్స్ సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయంలో అల్లూరి జయంతి





భీమునిపట్నం : విజయభాను న్యూస్ విప్లవజ్యోతి, మన్యం వీరుడు ,స్వాతంత్ర్య పోరాట సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు డి.వి.ఎస్.ఎస్.ఎన్ రాజు,మండ ప్రదేశిక సభ్యులు,సర్పంచ్ లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట రమణ ,సిబ్బంది తదితరులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే భీమిలి బీచ్ వద్ద ఉన్న అల్లూరి సీతారామరాజు పార్క్ లో స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ 3వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీ నూకాలమ్మ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వాసుపల్లి కొండబాబు,మాజీ కౌన్సిలర్స్ కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు, ఎర్నింటి అచ్చిబాబు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, కోంద్రు రామసూరప్పుడు, అనపర్తి సూర్యప్రకాష్ రావు, షేక్ బషీర్, బోని శ్రీను, బాకీ రమణారెడ్డి, గోరపల్లి సన్యాసిరావు,బోని సంజీవరావు, ప్రగడ చంటి,గేదెల సత్యనారాయణ, మహమ్మద్ అస్లాం, భాష, జమాల్పాల్గొన్నారు.

# అల్లూరి పోరాట స్ఫూర్తినీ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

## - మాజీ ఎమ్మెల్యే పల్లా



గాజువాక (విజయభాను న్యూస్) : మన్య వీరుడు విప్లవ జ్యోతి కీర్తిశేషులు అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని గాజువాక నియోజవర్గం మాజీ శాసనసభ్యులు విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు.

గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బ్రిటిష్ వారిని ఈ దేశం నుంచి తరిమినట్లే ఈ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైసీపీని కూడా క్విట్ ఇండియా స్ఫూర్తితో తరిమివేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో...

87వ కార్పొరేటర్ రాష్ట్ర పార్టీ కార్యదర్శ బోండా జగన్ జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ 67వ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు,తెదేపా నాయకులు పులి వెంకటరమణారెడ్డి, గంతకూర అప్పారావు,సింగూర్ ఆనంత్, కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, గోఖ్యాడ ముత్యాలు, చెరుకు నాగేశ్వరరావు, తమ్మిన విజయకుమార్, బైపల్లి గాంధీ. రట్టి వాసు, మొల్లి సోమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష ప్రోగ్రాం లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : 29వ వార్డ్ దండు బజార్ సచివాలయం కాంప్లెక్స్ జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లిసంతృప్త స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ప్రభుత్వం వైసీపీ ప్రజలకు పలు రకాల ధ్రువీకరణ పత్రాలు అందించిన ఎమ్మెల్యే వాసుపల్లిప్రతి సచివాలయ ఉద్యోగులు వారి పరిధిలోని ప్రజల సమస్యలు తెలుసుకోవాలని విజ్ఞప్తిలి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం కింద వాలంటీర్లు, గృహసారథులు మరియు సచివాలయ సిబ్బంది ద్వారా ప్రతి ఇంటిని సందర్శించి 570 సమస్యలను గుర్తించి నమోదు చేయగా అందులో 30% పనులు పూర్తి చేసి నేడు లబ్ధిదారులకు సర్టిఫికెట్స్ అందజేసామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తి గా అందేలా చేస్తున్న ఈ జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజల్లో జగనన్న పై నమ్మకం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు జరిగింది. ఇంకా అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశ్యంతో కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా లంచాలకు, వివక్షకు తావులేకుండా నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం వైసీపీ అన్నారు. సర్టిఫికేట్స్ పరంగా, పథకాలు పరంగా సమస్య ఉంటే దాన్ని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపుల్లో దాదాపు11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. అందులో భాగంగా కులం, ఆదాయం, జనన ధృవీకరణ, వివాహం, ఫ్యామిలీ మెంబర్, డెత్, బియ్యం కార్డులు, కుటుంబాల విభజన, సీసీఆర్సీ, మ్యుటేషన్లు, ఫోన్ నంబర్లకు ఆధార్ లింకేజి సర్టిఫికెట్లు ఇవన్నీ ఎటువంటి ఫీజు లేకుండా ఉచితంగా అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని జగనన్నకు, వైసీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో 29వార్డ్ కార్పొరేటర్ ఉరికూటి నారాయణ రావు, 29వార్డ్ ప్రెసిడెంట్, స్టేట్ ఫారెస్ట్ డైరెక్టర్ %ు జీజూ% ఇంచార్జ్ పీతల వాసు, స్టేట్ స్వచ్ఛంధ్ర డైరెక్టర్ నీలాపు లక్ష్మి, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, పలు శాఖల అధికారులు జోనల్ కమీషనర్ -4 శివప్రసాద్, ఏసీపీ వినయ్, ఏపిడీ పుణ్యవతి, డిఈఈ వెంకటేష్, %=ూ ు% సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర చేతుల మీదుగా

# ట్రైబల్ కల్చరల్ అండ్ ట్రైనింగ్ మిషన్ కు ఐఎస్ఓ సర్టిఫికెట్



అక్కయ్యపాలెం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి రాజన్న దొర చేతుల మీదుగా ట్రైబల్ కల్చరల్ అండ్ ట్రైనింగ్ మిషన్ కు ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది. విశాఖ నగరంలో జరిగిన కార్యక్రమంలో హైమా ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి ఆలపాటి శివ, సన్ గ్రీన్ సీఈఓ, ఆడిటర్ డాక్టర్ శృతి సమక్షంలో సర్టిఫికెట్ అందజేయడం జరిగింది. ట్రైబల్ కల్చరల్ అండ్ ట్రైనింగ్ మిషన్ ను అత్యంత క్వాలిటీ మేనేజ్మెంట్ గా గుర్తిస్తూ ఐఎస్ఓ 9001-2015 సర్టిఫికెట్ ను డిప్యూటీ సీఎం రాజన్న దొర మిషన్ ఎండికి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, అరకు ఎంపీ గొట్టేటి మాధవి, పలు వురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్ గ్రీన్ సీఈవో శృతి మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. ఐటిడిఏ పరిధిలో అనేక ప్రాంతాల్లో పచ్చదనం పర్యవేక్షించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో చక్కని గ్రీనరీ ఏర్పాటు చేసే అవకాశం తమ సంస్థకు లభించడం పట్ల ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేయాలని డాక్టర్ శృతి పిలుపునిచ్చారు.

# సమస్యలన్నీ పరిష్కరిస్తాం

## - దర్జీ నగర్ లో కాలువల నిర్మాణానికి రూ. 15 లక్షలు మంజూరు - రాష్ట్ర పరిశ్రమల శాఖ గుడివాడ అమర్నాథ్





అనకాపల్లి (విజయభాను న్యూస్) : అనకాపల్లి నియోజకవర్గంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ గుడివాడ అమర్నాథ్ చెప్పారు.అనకాపల్లి మండలం బవులవాడ పంచాయతీ దర్జీ నగర్ ఎంపీపీ గొర్లిసూరిబాబు నేతృత్వంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అమర్నాథ్ పాల్గొన్నారు. ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేసిన పథకాలనులబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వ పథకాలు ..ముఖ్యంగా పింఛన్లు సక్రమంగాఅందుతున్నాయా? అని లబ్ధిదారులను ప్రశ్నించగా, ప్రతినెల 1వ తేదీనే పింఛన్లుతీసుకొచ్చి ఇంటికి ఇస్తున్నారని లబ్ధిదారులు చెప్పారు. దీనిపైస్పందిస్తూ జనవరి నుంచి 3000 రూపాయలు పెన్షన్ అందుకుంటారని చెప్పారు. కాగా ఈ గ్రామంలో మురుగునీటి వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలన పడుతున్న ఇబ్బందులనుస్థానికులు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అమర్నాథ్ స్పందించికాలువల నిర్మాణానికి 15 లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు ప్రకటించారు. దీంతోదర్జీ నగర్ వాసులు హర్ష వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో మరికొన్ని మౌలికసదుపాయాలు కల్పించాలని స్థానికులుఅమర్నాథ్ ను కోరారు. తనుగ్రామాలకు పర్యటించినప్పుడు తన దృష్టికి వచ్చిన సమస్యలన్నిటినిపరిష్కరిస్తూ వస్తున్నానని, ప్రజలు మరికాస్త ఓపిక పడితే అన్ని సమస్యలకుపరిష్కార మార్గాన్ని చూపిస్తాను అని అమర్నాథ్ చెప్పారు. దర్జీ నగర్ గ్రామ ప్రజలు అమర్నాథ్ కు అడుగడుగునా నీరాజనాలు పలికారు.ఈ సందర్భంగా అమర్నాథ్ దర్జీ నగర్ లో 19 లక్షల రూపాయలతోనిర్మించిన సీసీ డ్రైన్లనుఆ తర్వాత బవులవాడలోపది లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ కాలువలు, రోడ్లను సుమారు పది లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించినఇంటింటి కొళాయిలకు అవసరమైన పైప్ లైన్లను అదేవిధంగా రావుగోపాలరావు కాలనీలో 20 లక్షలరూపాయలతో నిర్మించిన సిసి రోడ్లనుఅమర్నాథ్ రంభించారు.పార్టీ కార్యకర్త నక్కిన సోమేశ్వరరావు కిడ్నీ వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నవిషయాన్ని తెలుసుకొని అమర్నాథ్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న అమర్నాథ్ వెంటనే సంబంధిత వైద్యులతోమాట్లాడారు. మెరుగైన వైద్య సహాయం అందిస్తామని అమర్నాథ్ సోమేశ్వరరావుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య జగన్మోహన్ రెడ్డిగ్రామ స్వరాజ్యం అంటే ఏమిటో కళ్ళకు కట్టినట్టు చూపిస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వంతో పోల్చి చూస్తేమౌలిక సదుపాయాలు చాలా వరకుమెరుగుపడ్డాయని అన్ని వర్గాల వారికి ఉపాధి అవకాశాలు లభించాయని మంత్రిఅమర్నాథ్ చెప్పారు. విద్య, వైద్యంతో పాటు వ్యవసాయ రంగాలను గతంలో ఎన్నడూలేనివిధంగా తీర్చిదిద్దారని ఆయన అన్నారు. గతంలో ప్రతి చిన్న వైద్య పరీక్షకుదూరాభారం వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు ఇళ్ల వద్దకే వైద్యులు వచ్చేసదుపాయాన్ని జగన్మోహన్ రెడ్డి కల్పించారని ఆయన చెప్పారు. మంచి చేసే ముఖ్యమని మరువద్దని, ప్రజలు ఆయనను మనసులో పెట్టుకొని మళ్ళీగెలిపించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

# డిజిటల్ శిక్షణతో నాణ్యమైన విద్యా బోధన



రాజాం (విజయభాను న్యూస్) : డిజిటల్ శిక్షణతో నాణ్యమైన విద్యాబోధన అందించగలమని జీఎంఆర్ఐటీ ప్రిన్సిపాల్ సి.ఎల్. వి .ఆర్ .స్. వి ప్రసాద్ అన్నారు.మంగళవారం ఇంజినీరింగ్ కళాశాలలో డిజిటల్ బోర్డుల వినియోగం పై జరిగిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ సామర్థ్యాన్ని ,విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ శిక్షణను వినియోగించుకోవాలని కోరారు . ప్రభుత్వ ఆరశాలల ఉపాధ్యాయులకు ఈ శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్లానింగ్, బై జ్యూస్ వినియోగంపై ఈ శిక్షణ జరిగింది. ఈ శిక్షణ జరిగే విధానాన్ని డిప్యూటీ డిఈఓ బ్రహ్మయ్య సందర్శించారు.ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ ఆర్.మురళీకృష్ణ,పెసిలిటేటర్స్ కుమారాపు చంద్రునాయుడు ,ప్రసాద్,శిక్షకులు సతీష్ ,రవికిషోర్ లు. సీతంపేట, వీరఘట్టం, రాజాం, జీయంవస ప్రాంతాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష పై అవగాహన కల్పిస్తున్న

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్



అనంతగిరి విజయభాను న్యూస్ : జగనన్న సురక్ష ద్వారా దరఖాస్తు దారులకు 11రకాల ధృవపత్రాలు అందజేయడానికి వివిధ ప్రభుత్వ శాఖలు, వాలంటీర్లు అవగాహన కలిగి ఉండాలని మండల అభివృద్ధి అధికారి కుమార్ వివరిం చారు. అనంతగిరి మండలంలో మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. జగనన్న సురక్ష ని ఉద్దేశించి ఎంపిడిఓ కుమార్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమసేవా కార్య క్రమాలను ప్రజలకు సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. నూత నంగా జగనన్న సురక్ష ద్వారా పౌరసేవలను తీసుకురావడం అభినందనీయం అన్నారు.జగనన్న సురక్ష ద్వారా 11రకాల ధృవపత్రాలు కులం, ఆదాయ, జనన, మరణ, ధృవపత్రాలు. పట్టా దారు పాస్ పుస్తకాలు, మ్యారేజ్ సర్టిఫికేట్స్, భూములు రికార్డుల్లో పట్టాదారు ని మొబైల్ నెంబర్ ని ఆధార్ తో అనుసంధానం చేయడం, క్రాఫ్ కల్టివేటర్ రైట్స్ కార్డు సర్టిఫికెట్స్ వంటి సేవలు కోసం దరఖాస్తు చేసుకొన్న కొన్ని గంటల వ్యవధిలో నే (3రోజుల సమయం) రికార్డులు పరిశీలించి వారి వాలంటీర్లు ద్వారా దరఖాస్తుదారుల ఇంటి వద్ద కే ధృవపత్రాలు అందజేయడం జరుగు తుందన్నారు. మండలంలో గల 24 పంచా యతీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.

# సైకో పోయి సైకిల్ వస్తేనే రాష్ట్ర భవిష్యత్తు





రాజాం (విజయభాను న్యూస్): రాజాం నియోజకవర్గంలో భవిష్యత్తు గ్యారంటీ చైతన్య రథం బస్సు యాత్ర ఏడవ తేదీన ప్రారంభం కానుందని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ రాజాం తెలుగుదేశం పార్టీ శ్యాంపురం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజక వర్గం విస్తృత స్థాయి సమావేశం తెలిపారు, ఈ బస్సుయాత్ర కార్యక్రమం ను జయప్రదం చేయాలని నియోజక వర్గం నాయకులకు కార్యకర్తలకు కోండ్రు పిలుపు నిచ్చారు, వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రం పూర్తిగా కుంటిపడిందన్నారు, వైసీపీ ప్రభుత్వం ప్రతీ రంగంలో వైఫల్యం చెందిందని, ఒక్క అవకాశం అడిగి రాష్ట్ర ప్రజల నడ్డి విరిచిన జగన్ మోహన్ రెడ్డి కి భవిష్యత్తులో ప్రజలు గట్టిగా బుద్దిచెబుతా రన్నారు,సీఎం జగన్ మోహన్ రెడ్డి పదిలక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని దుయ్యబట్టారు,రాష్ట్రానికి మళ్ళీ మంచిరోజులు రావాలంటే అది చంద్రబాబు తోనే రాష్ట్ర సంక్షేమం సాధ్యం అని అన్నారు,జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసిన మినీ మానిఫెస్టోతో రాష్ట్ర ప్రజలు ఎంతో సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు, మహిళల కోసం మహాశక్తి18 ఏళ్ల నుంచి 59 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.1500 ఇంట్లో ఉండే మహిళలు ఎంత మంది ఉంటే అంతమందికీ ఆడబిడ్డనిధి,ఇంట్లో చదువుకొనే పిల్లలు ఎంతమంది ఉన్నా అందరికీ ఒక్కొక్కరికి 15 వేల చొప్పున ప్రోత్సాహకం,దీపం పథకం క్రింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం,మహిళలు జిల్లాలో ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణించినా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇద్దరికంటే ఎక్కువ సంతానం ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు అనే నిబంధన తొలగింపు, తాగునీటి కోసం మహిళలు ఎక్కడెక్కడి నుంచో నీరు మోసుకొంటూ తెచ్చుకోవాల్సిన అవసరం లేకుండా ఇంటింటికీ తాగునీటి కొళాయి కనెక్షన్, పేదవారిని జీవితాంతం పేదరికంలోనే ఉంచడం కాకుండా వారిని ధనికులను చేయడానికి పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్ తరహాలో ప్రజల భాగస్వా మ్యంతో నిర్దిష్ట కార్యక్రమం వంటి విప్లవాత్మక మైన పథకాలు తెచ్చి మహిళలను మహరానులుగా తీర్చిదిద్దేందుకు తీసుకొచ్చిన మాని ఫెస్టో తో వైసీపీ ప్రభుత్వం కు వెన్నులో ఒణుకు మొదలైందన్నారు, ప్రజలకు అందు బాటులో ఉండే నిత్యావసర వస్తువుల ధరలు విప రీతంగా పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిచారన్నారు, సీఎం జగన్ మోహన్ రెడ్డి కేవలం విధ్వంసం తప్ప ఏం లేదని ఎద్దేవా చేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం నాయ కులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థి



పరవాడ:-"ఎన్టీఆర్ జిల్లా బాక్సింగ్ సంఘం"వారి ఆధ్వర్యంలో ఆంధ్ర లోయల కాలేజీ విజయవాడ లో 9 నుండి 11 తారీకు జూన్ 23 జరిగిన 5 వ జూనియర్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛాంపియన్ షిప్ లో సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో 11 వ తరగతి చదువుతున్న నటరాజన్ మణికంఠన్ హరిన్

అను విద్యార్థి ం 80కేజీస్ విభాగం లో గోల్డ్ మెడల్ సాధించి ఈ నెల 8 వ తారీకు నుండి 14వ తారీకు వరకు అరుణచల్ ప్రదేశ్ (ఇటనగర్ )లో జరుగు జాతీయ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించినట్టుపాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.సీతలక్ష్మి, తెలిపారు.ఈ సందర్భంగా బాక్సర్ మణికంఠ ను అభినందనలు తెలుపుటకు ఏర్పాటు సభను ఉద్దేశిస్తూ పాఠశాల చైర్మన్ పి.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గమనం గూర్చే కానిగమ్యం గూర్చి ఆలోచనే లేకుండా విద్యార్థి చదువు సాగిపోకుండా, చదువుతో పాటు పిల్లలు ఏ పనిని ఇష్టపడతారో ఆ పని లేదా ఆటలో ఇతరుల కంట బాగా చేయగల్గుతు అభిరుచిగా మార్చుకొంటే ఆది కూడ వృత్తిగా మారే అవకాశంలు చాలా ఉన్నవి అని"మీ జీవిత ధ్యేయం""మీ జీవిత లక్ష్యం"అంటూ పెద్ద పెద్ద మాటలతో పిల్లలకు ఒత్తిడికి గురి చేయాకుండా చదివిస్తేఇలాంటి మాణిక్యాలు లాంటి బాక్సర్ లు తయారు అవుతారు అని, ఈ బాక్సర్ జాతీయ స్థాయి లో కూడా రాణించలని ఆకాంక్షిస్తూ..అభినందనలు తెలిపారు.పాఠశాల సీఈఓ కె. నిశంత్, కోఆర్డినేటర్ రామలక్ష్మి పాల్గొన్నా ఈ కార్యక్రమం లో ఆటలలో రాణిస్తున్న క్రీడాకారుడుకు ,స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధు బాబు, కోచ్ లు మనీష్, రమ్య, కృష్ణవేణి లకు అభినందనలు తెలిపారు.

# ఘనముగా మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి వేడుకలు



కాకినాడ (విజయభాను న్యూస్) : ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య 90వ జయంతి వేడుకలను కాకినాడ వై యమ్ వి ఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం వై ఎం వి ఏ హాల్లో అధ్యక్షుడు లింగమల్లు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి గోదావరి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పెద్ది రత్నాజీ మాట్లాడుతూ 1933జూలై నెలలో జన్మించిన రోశయ్య, ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకుని ఎల్లవేళలా ప్రజలకు అండగా ఉన్న ఆయన తమ కులానికి చెందడం తమ అదృష్టమని తెలిపారు. ఆర్థిక మంత్రిగా 15 సార్లు రాష్ట్ర శాసనసభ్యలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఒకే ఒక ఆర్థిక మంత్రి రోశయ్య మాత్రమేనని స్పష్టం చేశారు. అలాగే వైశ్యుల అభివృద్ధికి తన వంతు కృషి చేసిన ఆయన సేవలు ఎనలేనివని కొనియాడారు. కాకినాడ నగరంలో త్వరలో రోశయ్య కాస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా లింగముల కృష్ణమూర్తి మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి తనదైన ప్రణాళిక రచించి, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి అన్ని తానై నడిపించిన ఘనత రోషయ్యకే దక్కుతుందన్నారు.రాష్ట్ర మహిళా ఆర్యవైశ్య అధ్యక్షురాలు నాళం ఆండాళ్ళు మాట్లాడుతూ, రోశయ్య వంటి ఒక విజ్ఞాని మన రాష్ట్రంలో మన మధ్యన ఉండి మన పట్ల, ప్రజల పట్ల ఎల్లప్పుడు ఆదరాభిమానాలు చూపించిన మహోన్నత వ్యక్తి రోశయ్య మాత్రమేనని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపార వేత్త కంతేటి కాశీ వంటి దాతల సహకారంతో బీద ప్రజలకు వస్త్ర దానంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎం వి ఏ సెక్రటరీలు దంగేటి ప్రసాద్,వి ఆనంద్ ఆర్యవైశ్య మహాసభ అర్బన్ అధ్యక్షుడు బాదం మధు, సెక్రటరీ సిరి శ్రీనివాస్, ఎస్ సాయిరాం, వై రమేష్ ,పోబోలు చిన్న పున్నయ్య టి సుబ్రమణ్యం నూలు పూర్ణయ్య, కే మురళీకృష్ణ, పి కనకరాజు, చెన్న మాధవరావు, దాసరి కిషోర్, పులవర్తి సీతారామమూర్తి, సంక శ్రీనివాసరావు బోగవిల్లి రామారావు, సుబ్బారావు,యడ్లపల్లి(రాధిక) శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాధనం వృధా ఎందుకు, ముఖ్యమైన సమస్యలను ప్రక్క త్రోవ పట్టించడానికా?

### డాక్టర్ పి.రామకృష్ణ అనంతగిరి జేఏసీ కన్వీనర్ డిమాండ్



అనంతగిరి విజయభాను. న్యూస్ : జగనన్న సురక్ష అంటే, ఎంఆర్ రో,ఆఫీసులో క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్, రేషన్ కార్డు చేసిస్తాము, ఇదేనా, గత ప్రభుత్వలు కూడా చేసాయి కదా, దీనికి ప్రజాధనం వృధా ఎందుకు గతం నుండి అనవాయితీగా వస్తున్న చేస్తున్న పథకాలను, సురక్ష అని పేరు పెట్టి అవసరం అయినా విషయాలు గాలికొదిలేస్తున్న ప్రభుత్వం, గిరిజన ప్రాంతంలో నీటి సమస్య కోసం ప్రోగ్రాం పెట్టండి శాశ్వత పరిస్కారం చూపండి, రోడ్డు లేక గర్భిణీలు మృత్యువాత పడుతున్నారు, వాటి నివారణకు చర్యలు చేపట్టండి, ఎపిడిమిక్ సీజన్ రోగాలు భారిన పడకుండ చర్యలు చేపట్టండి, గతంలో చేసిన పనులు మేమే చేస్తున్నాం అని ప్రచారాలు మానుకోవాలి, ఇంతవరకు రెవిన్యూ ఆఫీసులో ఈపనులు జరగడం లేదా, అందుకే సురక్షా కార్యక్రమం పెట్టి చేస్తున్నట్లుంది ఈ ప్రభుత్వం, ఇప్పటి కైనా ప్రజలకు .అవసరమైన త్రాగు నీరు, రహదారులు వేయాలని కోరుతున్నామని ఆదివాసీ జేఏసీ కన్వీనర్ డాక్టర్ పి, రామకృష్ణ, డిమాండ్ చేశారు.

## సమస్యలను వెంటనే పరిష్కరించడమే జగనన్న సురక్ష



పరవాడ:- సమస్యలను వెంటనే పరిష్కరించడమే జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశం అని వేన్న లపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు పేర్కొన్నారు..వెన్నెలపాలెం గ్రామ పంచాయితీ లో జగనన్న సురక్ష కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది.. గ్రామ పంచాయితీ సర్పంచ్ వెన్నెల అప్పారావు , వార్డ్ సభ్యులు, సెక్రటరీ, వీఆర్వో, గృహసారధులు. కన్వీనర్ వాలంటీర్స్ ,సచివాలయం స్టాఫ్ అందరితో కలిసి ఎవరికి అయిన మన ప్రభుత్వ లో ఏమైనా సమస్యలు వుంటే తెలుసు కొని వల్ల సమస్యలు తీర్చడమే ఈ గొప్ప కార్యక్రమం అని అన్నారు...

## బ్రిటిష్ పాలికల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి

### పరవాడ ఎంపీడీవో హేమ సుందర్ రావు వెల్లడి



పరవాడ:- పండ్ల కేంద్రమైన పరవార్ లో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు 125వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో హంసుందర్ రావు హాజరై నారు.. ముందుగా అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల గుండెల్లోకి దూసుకుపోయిన విప్లవ బాణం అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు.. స్వతంత్ర సమరయోధుడు, సాయుధ పోరాటయోధుడు, మన్యం విప్లవీరుడు, బ్రిటిషర్ల గుండెల్లో రైలు పరిగెత్తించిన యోధుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు.. ఆయన మన దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు...

ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి పద్మజ, ఏవో రాంబాబు, పంచాయతీరాజ్ ఏఇ రామారావు, ఎనర్జీ ఎస్ భాగ్యలత, సీనియర్ అసిస్టెంట్ రాజు, పరవాడ కార్యదర్శి అచ్యుతరావు, గొర్లి వాని పాలెం సెక్రెటరీ మహేష్ ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# సురక్ష ఒక సువర్ణ అవకాశం

## అనంతగిరి, గుమ్మ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి వ్యాఖ్య




అనంతగిరి విజయభాను. న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు ఒక సువర్ణ అవకాశం అని అనంతగిరి ఎంపీపీ శ్రీమతి లిశెట్టి నీలవేణిలి వ్యాఖ్యానించారు. మండలంలో అనంతగిరి, గుమ్మ గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాలలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమం ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు.వైఎస్ఆర్సిపి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుందని ఈ నేపథ్యంలో అర్హులైన అభ్యర్థులు మిగిలి ఉంటే వారికి సైతం సంక్షేమ ఫలాలు దక్కే విధంగా ఈ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. 11 రకాల సేవలను ఉచితంగా అందించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమం ప్రారంభమైంది అన్నారు. ఈ మేరకు అనంతగిరిలో 247, గుమ్మ సచివాలయ పరిధిలో 741 సేవలను జగనన్న సురక్ష కార్యక్రమంలో ఇవ్వడం జరిగిందని అధికారులు తెలిపారు .అదే విధంగా గ్రామసభ రోజు సాయంత్రం ఐదు గంటల వరకు సేవలు పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు .ఓ పక్క సంక్షేమ ఫలాలను అందిస్తూ మరోపక్క ప్రతి గ్రామ సచివాలయ పరిధిలో సుమారు కోటి రూపాయలతో సచివాలయ భవనాలు రైతు భరోసా కేంద్రాలు హెల్త్ వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు జగనన్న ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా ఎంపీపీ గుర్తు చేశారు .గుమ్మ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయ భవనాలు పూర్తి అవ్వక పోవడంపై స్థానికులు అధికారులను నిలదీశారు. ఈ మేరకు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పై పోలీసులకు ఫిర్యాదు చేయాలని గ్రామ సభలో తీర్మానించి ఫిర్యాదు సిద్ధం చేశారు .సమస్యలను తొలగించి త్వరితగతిన భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ నీలవేణి అధికారులను ఆదేశించారు . అదేవిధంగా సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తామని హామీ ఇచ్చారు. అనంతగిరి సచివాలయ పరిధిలో సురక్ష సేవలో కొంత జాప్యం జరిగిందని వార్డు సభ్యులు గిరిజనులు వాపోయారు.

## వైకేపీ సిబ్బందికి శిక్షణ




రాజాం (విజయభాను న్యూస్ ) : రాజాం మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఎస్వీఈపీ కార్యక్రమాలు అమలుపై బీఆర్పీ లీడర్లు, సీఆర్పీలు, సీసీలకు ఎన్ఆర్ఎల్ఎమ్ సెంట్రల్ టీమ్ మెంబెర్స్ మిల్లిందు ముఖర్జీ, పశ్చిమ బెంగాల్ కు చెందిన గౌతమ్ మజుందార్ శిక్షణ ఇచ్చారు. మహిళల రుణాలకు సంబంధించి బిజినెస్ ప్లాన్ లు తయారీ, నిధులు మంజూరు, జీవనోపాధులు పెంపు, పుస్తక నిర్వహణ మరియు రికవరీ మొదలగు విషయాలపై చర్చించడం జరిగినది. బుధవారం సంతకవిటి మండలం లో గుల్ల సీతారాంపురం గ్రామం లో ఎస్వీఈపీ ద్వారా లబ్ది పొందిన సంఘ సభ్యుల యొక్క జీవనోపాధులను పరిశీలించి వారితో వారి యొక్క ఆదాయ వ్యయాలపై చర్చించడం జరుగుతుందని అన్నారు.

# 'రంగబలి'తో తెలుగులో పరిచయం కావడం నా అదృష్టం



## యుక్తి తరేజ

యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగ శౌర్య, కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వం వహిస్తున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ 'రంగబలి'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఎస్ ఎల్ వి సినిమాస్ పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రంలో యుక్తి తరేజ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా టీజర్, థియేట్రికల్ ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్ వచ్చింది. జూలై 7న విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ యుక్తి తరేజ విలేకరుల సమావేశంలో 'రంగబలి' విశేషాలని పంచుకున్నారు

రంగబలి ప్రాజెక్ట్ లోకి ఎలా వచ్చారు ?

దర్శకుడు పవన్ ఈ సినిమాలో పాత్ర కోసం ఆడిషన్స్ చేశారు. మొదట లుక్ టెస్ట్ జరిగింది. తర్వాత రెండు సీన్స్ ఇచ్చి నటించమని చెప్పారు. ఈ పాత్రకు నేను సరిపోతానని నమ్మకం కుదిరిన తర్వాతే ఎంపిక చేశారు. ఇది నా మొదటి తెలుగు సినిమా. నా మొదటి సినిమాకే నాగశౌర్య గారితో పాటు మంచి నిర్మాణ సంస్థలో పని చేయడం అదష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

ఇందులో మీ పాత్ర గురించి చెప్పండి ?

ఇందులో మెడికల్ స్టూడెంట్‌గా కనిపిస్తా. నా పాత్ర పేరు సహజ. తనది చాలా కూల్ క్యారెక్టర్. పేరుకి తగ్గట్లే చాలా నాచురల్ గా వుంటుంది.

నాగశౌర్యతో పని చేయడం ఎలా అనిపించింది ?

నాగశౌర్య చేసిన సినిమాల గురించి తెలుసు. ఆయన సినిమాల్లో పాటలు విన్నాను. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. నాగశౌర్య గారు గ్రేట్ కో స్టార్. మంచి మనసున్న వ్యక్తి. చాలా స్పోర్టివ్. అద్భుతమైన యాక్టర్.

ఈ సినిమాలో మీరు ఎదుర్కొన్న సవాళ్ళు ఏంటి ?

నా మాతృభాష హిందీ. తెలుగులో ఖచ్చితంగా భాషాపరమైన సవాల్ వుంటుంది. పెద్ద పేరా గ్రాఫ్ డైలాగులు నేర్చుకొని చెప్పడం కొంచెం ఛాలెంజ్‌గా అనిపించింది. ఈ విషయంలో డైరెక్షన్ టీం కి చాలా థాంక్స్ చెప్పాలి. చాలా హెల్ప్ చేశారు. అలాగే దర్శకుడు పవన్ స్క్రిప్ట్‌ని ముందే ఇచ్చేవారు. దాని వలన నాకు సీన్‌పై ఒక అవగాహన వచ్చేది. పవన్ సినిమాని చాలా అద్భుతంగా తీశారు.

మీ నేపథ్యం గురించి చెప్పండి ?

మాది హర్యాన. ఢిల్లీ యూనివర్శిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాను. కాలేజీలో ఉన్నప్పుడే డ్యాన్స్ స్కూల్‌లో జాయిన్ అయ్యాను. చాలా డ్యాన్స్ పోటీల్లో పాల్గొన్నాను. అలాగే ఢిల్లీ ఫ్రెష్ ఫేస్ కాంపిటీషన్‌లో విన్ అయ్యాను. తర్వాత మోడలింగ్ మొదలుపెట్టాను. తర్వాత యాక్టింగ్ ఆడిషన్స్ ఇచ్చాను. లుట్ గరు అనే పాట మంచి పేరు తీసుకొచ్చింది. అలా ఈ జర్నీ మొదలైయింది.

తెలుగులో మీ ఫేవరేట్ హీరో ? హీరోయిన్ ?

తెలుగులో నా ఫేవరేట్ హీరో అల్లు అర్జున్. తన డ్యాన్స్ అంటే చాలా ఇష్టం.

ఆయన డ్యాన్స్‌ని మ్యాచ్ చేయడం కష్టం. కానీ కలసి డ్యాన్స్ చేయాలని వుంది. అలాగే హీరోయిన్స్‌లో అనుష్కశెట్టి అంటే ఇష్టం.

తెలుగులో కొత్త సినిమాలు చేస్తున్నారా ?

కొన్ని కథలు వింటున్నాను.

ఈ సినిమా తర్వాత సైన్ చేస్తాను.

# బోల్డ్ సీన్స్‌లో నటించడంపై విమర్శలు.. స్పందించిన తమన్నా



: 'లస్ట్ స్టోరీస్–2', 'జీ కర్దా' ప్రాజెక్టులతో ప్రస్తుతం సోషల్‌మీడియా వేదికగా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు నటి తమన్నా . ఆయా సిరీస్‌ల్లో ఆమె బోల్డ్ సీన్స్‌లో నటించడమే ఈ వ్యతిరేకతకు కారణం. ఈ విమర్శలపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడారు. హీరోలు బోల్డ్ సన్నివేశాల్లో నటిస్తే ఎవరూ విమర్శలు చేయరని.. నటీమణులు చేస్తే మాత్రం ఇంతటి వ్యతిరేకత ఎందుకు వస్తుందో తనకు అర్థం కావడం లేదని ఆమె అన్నారు.

"ప్రస్తుతం ఉన్న యుగంలో ఇలాంటి వ్యతిరేకత వస్తుందని నేనస్సలు అనుకోలేదు. కొంతమంది పురుషులు సామాజిక మాధ్యమాల వేదికగా నాపై ఇలాంటి విమర్శలు చేయడం చూస్తుంటే వింతగా ఉంది. చిన్న వయసులోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టా. కెరీర్ మొదలైన నాటి నుంచి గ్లామర్ పాత్రలు పోషిస్తూనే ఉన్నా. అంతేకానీ, మొదట్లో డీ గ్లామర్ రోల్స్ చేసి.. సడెన్‌గా ఇలాంటి ప్రాజెక్ట్స్‌లోకి అడుగుపెట్టలేదు. ఒక నటి ఇంటిమేట్ సీన్స్‌లో యాక్ట్ చేస్తే పర్సనల్ ఎటాక్‌కు ఎందుకు పాల్పడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. హీరోలు కూడా ఇలాంటి సీన్స్ తరచూ చేస్తూనే ఉంటారు. వాళ్లు సూపర్‌స్టార్స్ కూడా అవుతారు. ఈ 18 ఏళ్ల కెరీర్‌లో కొన్ని రూల్స్ పాటించా. నో కిస్ పాలసీ కూడా నా కాంట్రాక్ట్‌లో ఉంటుంది. అయితే, కెరీర్‌పరంగా వృద్ధి చెందాలంటే మారాలనే భావనతోనే ఇప్పుడు ఈ ప్రాజెక్ట్‌లు చేశా" అని తమన్నా వివరించారు.

# డిసెంబర్‌లో 'ఘంటసాల ది గ్రేట్' బయోపిక్ విడుదల

అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు జీవిత కథ ఆధారంగా రూపొందిన చిత్రం 'ఘంటసాల ది గ్రేట్'. టైటిల్ పాత్రలో యువ గాయకుడు కృష్ణ చైతన్య, ఆయన భార్య సావిత్రి పాత్రలో మృదుల నటించారు. అన్యక్తరామ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పతాకంపై ఫణి నిర్మాతగా, గాయకుడు జి.వి భాస్కర్ నిర్మాణ సారధ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. 'ఘంటసాల పాటశాల' సంకలన కర్త సి.హెచ్. రామారావు దర్శకత్వం వహించారు. షూటింగ్ తదితర కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం డిసెంబర్‌లో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం పోస్టర్‌ను ఫిల్మ్ చాంబర్‌లో ప్రముఖ నిర్మాత సి. కల్యాణ్ ఆవిష్కరించారు. ప్రముఖ నిర్మాత సి. కల్యాణ్ మాట్లాడుతూ "ఘంటసాల అనగానే మనందరి ఒళ్లు పులకరిస్తుంది. మన నరనరాన ఆయన పేరు ఉండిపోయింది. అలాంటి గొప్ప వ్యక్తి కథతో, ఘంటసాలగారి మీద ఉన్న అభిమానంతో దర్శకుడు రామారావు ఈ ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నానికి నిర్మాతలు చక్కని సహకారం అందించారు. ఘంటసాల గారి మీద మనకున్న అభిమానాన్ని చూపించాలంటే ఈ సినిమాను సూపర్‌హిట్ చేయాలని ఫిల్మ్ ఇండిస్ట్రీ తరఫున ప్రేక్షకులు అందరినీ కోరుతున్నా. టైటిల్ పాత్ర పోషించిన గాయకుడు కష్ణ చైతన్యకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆశిస్తున్నా" అని అన్నారు.



ఈ కార్యక్రమంలో తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు కె.ఎల్. దామోదర్ ప్రసాద్, నిర్మాతల మండలి కోశాధికారి తుమ్మలపల్లి రామసత్యనారాయణ, నిర్మాతల మండలి కార్యదర్శి ప్రసన్న కుమార్, ఘంటసాల పాత్రధారి కృష్ణచైతన్య, చిత్ర నిర్మాణ సారథి జి.వి. భాస్కర్, చిత్ర సమర్పకులు లక్ష్మీ ప్రసాద్, చిత్ర దర్శకుడు సిహెచ్ రామారావు, దర్శకులు బాబ్జి, బాలాజీ కర్రి తదితరులు పాల్గొన్నారు.

# ఐకాన్ స్టార్‌తో - త్రివిక్రమ్ నాలుగో సినిమా..!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో 'జులాయి', 'సన్ ఆఫ్ సత్యమూర్తి', 'అల వైకుంఠపురములో' సినిమాలు రూపొందాయి. ఈ మూడు సినిమాలు కూడా ఒకదానికి మించి మరొకటి అన్నట్టుగా ఘన విజయం సాధించాయి. ముఖ్యంగా 'అల వైకుంఠపురములో' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందింది. అగ్ర చిత్ర నిర్మాణ సంస్థ హారిక డ హాసిని క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం.8 కోసం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు వారి ప్రియతమ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తో మరోసారి జతకట్టారు. అల్లు అర్జున్, త్రివిక్రమ్ కలయికలో రూపొందనున్న నాలుగో సినిమాని ఈరోజు ఉదయం 10:08 గంటలకు ప్రకటించారు.

ఈ సందర్భంగా అనౌన్స్ మెంట్ వీడియోని విడుదల చేశారు.

గత చిత్రాలను మించి అత్యంత భారీ స్థాయిలో అద్భుతమైన అను భూతిని పంచే చిత్రాన్ని అందించబోతున్నామని వీడియో ద్వారా తెలిపారు. నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్రబందం త్వరలో ప్రకటించనుంది.

# భోళా శంకర్.. ముగించారు



ఈ సంక్రాంతికి 'వాల్తేరు వీరయ్య'గా అలరించారు కథానాయకుడు చిరంజీవి. ఇప్పుడు 'భోళా శంకర్'గా సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. రామబ్రహ్మం సుంకర నిర్మాత. తమన్నా కథానాయిక. కీర్తి సురేష్, సుశాంత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు చిత్ర బృందం సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా చిరు, మెహర్ కలిసి దిగిన ఫొటోల్ని పంచుకుంది. ప్రస్తుతం నిర్మాణాంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పాటలు, ట్రైలర్ త్వరలో విడుదల కానున్నాయి. సినిమా ఆగస్టు 11న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: మహతి స్వర సాగర్, ఛాయాగ్రహణం: డడ్లీ.

# శెట్టి.. పొలిశెట్టి రాకకు వేళాయే!



'మిస్ శెట్టి.. మిస్టర్ పొలిశెట్టి'గా వినోదాలు పంచేందుకు సిద్ధమవుతున్నారు అనుష్క, నవీన్ పొలిశెట్టి. ఈ ఇద్దరూ జంటగా నటించిన ఈ చిత్రాన్ని మహేష్‌బాబు.పి తెరకెక్కించారు. యువీ క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఆగస్టు 4న విడుదల కానుంది. ఈ విషయాన్ని చిత్ర బృందం సోమవారం అధికారికంగా ప్రకటించింది.

"ఆహ్లాదకరమైన సరికొత్త ప్రేమకథతో తెరకెక్కిన చిత్రమిది. ఇందులో నవీన్ స్టాండప్ కమెడియన్ సిద్ధు అనే పాత్రలో కనిపించనున్నారు. అన్విత రవళి శెట్టి అనే చెఫ్ పాత్రను అనుష్క పోషించింది. ఈ చిత్రంలో హీరో ధనుష్ ఓ పాట పాడారు" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: రధన్, ఛాయాగ్రహణం: నీరవ్ షా.

# సింధు సత్తాచాటేనా



కాల్గరీ: భారత స్టార్ షట్లర్ పి.వి.సింధు.. కెనడా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 500 టైటిల్‌పై గురిపెట్టింది. ఒలింపిక్ అర్హత చక్రం మొదలైన నేపథ్యంలో కెనడా ఓపెన్‌లో వీలైనన్ని ఎక్కువ ర్యాంకింగ్ పాయింట్లు సాధించాలని భావిస్తోంది. ఈ టోర్నీలో సింధు నాలుగో సీడ్‌గా బరిలో దిగనుంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో తాలియా (కెనడా)తో సింధు తలపడనుంది. మొదటి రెండు రౌండ్లు దాటితే క్వార్టర్‌ఫైనల్లో సింధుకు ఎనిమిదో సీడ్ నొజొమి ఒకుహర (జపాన్) ఎదురవ్వొచ్చు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో రెండో సీడ్ కున్లావత్ వితిద్సర్న్ (థాయ్‌లాండ్)తో లక్ష్యసేన్ పోటీపడనున్నాడు. పురుషుల డబుల్స్‌లో జూలియెన్- విలియమ్ (ఫ్రాన్స్)తో కృష్ణ ప్రసాద్- విష్ణువర్ధన్‌గౌడ్, మిక్స్‌డ్ డబుల్స్‌లో యుకి- మిసాకి (జపాన్)తో సుమీత్‌రెడ్డి- అశ్విని పొన్నప్ప, రుతనపక్- జెనిచ (థాయ్‌లాండ్)తో నవనీత్- ప్రియ తమ పోరాటాన్ని ప్రారంభిస్తారు.

# తొమ్మిదో టైటిల్‌పై భారత్ గురి



శాఫ్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు వేళైంది. తొమ్మిదోసారి టైటిల్ సాధించాలన్న పట్టుదలతో ఉన్న డిఫెండింగ్ ఛాంపియన్ భారత్.. తుది పోరులో కువైట్‌ను ఢీకొంటుంది. లెబనాన్‌తో సెమీఫైనల్లో పెనాల్టీ షూటౌట్లో నెగ్గిన ఛెత్రి సేన జోరు మీదుంది. ఈ టోర్నీలో లీగ్ దశలో కువైట్‌తో జరిగిన మ్యాచ్‌ను భారత్ 1–1తో డ్రా చేసుకుంది. ఈ నేపథ్యంలో ఫైనల్లో దూకుడుగా ఆడి టైటిల్ కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉంది. ఎప్పటిలాగే ఛెత్రినే జట్టుకు కీలకం కానున్నాడు. లీగ్ దశలో మూడు మ్యాచ్‌ల్లోనూ గోల్ కొట్టిన ఈ స్టార్.. లెబనాన్‌తో సెమీస్‌లో నిర్ణీత సమయంలో బంతిని లక్ష్యానికి చేర్చలేకపోయాడు. ఫైనల్లో అతడు చెలరేగుతాడని భారత్ ఆశలు పెట్టుకుంది. వరుసగా రెండు ఎల్లో కార్డులు రావడంతో లెబనాన్‌పై ఆడలేకపోయిన కీలక డిఫెండర్ సందేశ్ తిరిగి జట్టులోకి చేరడం భారత్ బలాన్ని పెంచింది. అన్వర్ అలీ స్థానంలో అతడు ఆడనున్నాడు. ఉదాంత సింగ్ ఫామ్ కూడా కీలకమే. అయితే కువైట్‌తో పోరు అంత సులభం కాదని ఛెత్రి బృందానికి తెలుసు. ముఖ్యంగా ఆ జట్టు పటిష్టమైన డిఫెన్స్‌ను ఛేదించడం పెద్ద సవాల్. ఏమాత్రం అలసత్వానికి చోటిచ్చినా పరాభవం తప్పదు.

# దేశ స్వాతంత్ర సిద్ధిలో అల్లూరి పోరాటం అమోఘం

## - నగర సీపీ కార్యలయంలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : భారతదేశ స్వతంత్ర సిద్ధిలో అల్లూరి సీతారామరాజు పోరాటాలు అమోఘమైనవని విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్ త్రివిక్రమ వర్మ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో అల్లూరి చిత్ర పటానికి నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం.త్రివిక్రమ వర్మ, (ఐ.పి.ఎస్) పుష్పమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా సి.పి త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు (1897 జూలై 4 – 1924 మే 7) ఒక మహో జ్వల శక్తి అనీ, అల్లూరి సీతారామరాజు ప్రజల తరుపున నిలబడి, వారిని చైతన్య పరిచి, స్వాతంత్ర పోరాటం వైపు నడిపించి, భారత దేశం స్వాతంత్ర సిద్ధికి కృషి చేసిన వారిలో ఒకరని ఉద్ఘాటించారు, అల్లూరి సీతారామరాజు ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీయతా భావాన్నీ, దేశభక్తినీ పురిగొల్పాయి అని తెలిపారు.

ఈ కార్యక్రమం లో సిపీ తో పాటుగా నగర పోలీసు ఉన్నతాధికారులు, కమిషనరేట్ సిబ్బంది, ఆర్మడ్ రిజర్వు అధికారులు మరియు సిబ్బంది పాల్గొని మన్యం వీరుడు, విప్లవ పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు కి నివాళు లు అర్పించారు.

# అల్లూరి స్ఫూర్తి దేశానికే గర్వకారణం

## - అల్లూరి కి నివాళులర్పించిన ఎస్పీ మురళీకృష్ణ



అనకాపల్లి (విజయభాను న్యూస్) : అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె.వి.మురళీకృష్ణ (ఐపీఎస్) చిత్రపటానికి పూలమాలలు తో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి జయంతిని జరుపుకోవడం తెలుగు జాతికే కాకుండా దేశానికే గర్వకారణమని అన్నారు. చిన్న వయసులోనే బ్రిటీష్ వారిని గడగడ లాడించి, గిరిజనులందరినీ సమీ కరించి సాయుధ పోరాటంతో ముందుకు సాగారని కొనియాడారు. దేశ చరిత్రలో ఆయన పోరాటం మాత్రం శాశ్వతంగా నిలిచి పోతుందన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణ రావు, ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పి పీ.శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్ లు చంద్రశేఖర్, పైడపు నాయుడు, అప్పలనాయుడు, నీలయ్య, ఏ.ఓ శారద మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎ.ఎస్.ఆర్. నగర్ లో అల్లూరికి ఘన నివాళులర్పించిన నగర మేయర్, కలెక్టర్





కంచరపాలెం,(విజయభాను న్యూస్) : స్వాతంత్ర సంగ్రామంలో విప్లవ జ్యోతిని రగిలించిన విప్లవకారుడు మన్యం వీరుడు మన అల్లూరి సీతారామరాజు అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి కొనియాడారు. మంగళవారం ఉత్తర నియోజకవర్గంలోని 5వజోన్ 49వ వార్డు పరిధిలోని ఎ.ఎస్.ఆర్. నగర్ లోని అల్లూరి సీతారామరాజు 126 జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, నగర వైకాపా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తో కలిసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మహోన్నత వ్యక్తి అల్లూరి అని కొనియా డారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని సాయిధ పోరాటంతో కంటిమీద కునుకు లేకుండా చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ విప్లవ వీరుడు మన్యం దొర అల్లూరి గిరిజనుల హక్కుల కొరకు పోరాడిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మాట్లా డుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి తెలుగు వాడి సత్తా చాటిన అల్లూరిని మనం ఎప్పుడూ గుర్తుంచు కోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కటారి అనిల్ కుమార్‌రాజు, అల్లు శంకర్, రొయ్య వెంకటరమణ, వావిలపల్లి ప్రసాద్, జోనల్ కమిషనర్ ఆర్జీవి కృష్ణ, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 'అమ్మేది ఎవడురా.. కొనేది ఎవడురా'

గాజువాక(విజయభాను న్యూస్ ): విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అన్ని, ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టారు. అమ్మేది ఎవడురా, కొనేది ఎవడురా అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు ఆదినారాయరాయణ, ఉక్కు కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

# బ్రిటిష్ సామ్రాజ్యానికి కంటి మీద కునుకు లేకుండా చేసిన మహోన్నత వ్యక్తి

## విప్లవ జ్యోతి అల్లూరి కి ఘన నివాళులర్పించిన నగర మేయర్



విశాఖపట్నం (**విజయభాను న్యూస్**) : విప్లవ జ్యోతి బ్రిటిషర్ల గుండెల్లోకి దూసుకుపోయిన అల్లూరిని పుడమి ఉన్నంతవరకు ప్రజల గుండెల్లో నిలిచే ఉంటారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మంగళవారం ఆమె విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 126వ జయంతి సందర్భంగా బీచ్ రోడ్ పార్కు హోటల్ వద్ద అల్లూరి విగ్రహానికి జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ తో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ తెల్లదొరలను గడగడలాడించి గిరిజన హక్కులకై పోరాడిన మహోన్నత వ్యక్తి అల్లూరిని, రవి అస్తమించని సామ్రాజ్యాన్ని సైతం గడగడలాడించి తెలుగు వాడి పౌరుషాన్ని బ్రిటిష్ ప్రభుత్వానికి చూపారని, అగ్గి దొర, మల్లు దొర అనే అనుచరులతో సాయుధ పోరాటాలు చేసి చివరకు బ్రిటిష్ వారి తూటాలకు బలై అమరుడు అయ్యారని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కొరకు అతి చిన్న వయసు నుంచి ఎన్నో పోరాటాలు చేశారని, విశాఖ జిల్లా పాండ్రంగిలో 1897 సంవత్సరం జులై 4వ తేదీన జన్మించారని పేర్కొన్నారు. అనంతరం జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ విప్లవ జ్యోతి మన్యం వీరుడు అల్లూరి దేశ స్వాతంత్రానికి ఎనలేని కృషి చేశారని, బ్రిటిష్ సామ్రాజ్యానికి కంటి మీద కునుకు లేకుండా చేసిన మహోన్నత వ్యక్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియ్యని శ్రీధర్, కట్టమూరి సతీష్, ఉత్తర నియోజవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, జివిఎంసి అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, వర్మ, పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరావు, కార్యదర్శి నల్లనయ్య, పర్యవేక్షక ఇంజనీర్లు కృష్ణారావు, సత్యనారాయణ రాజు, రవి, శ్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి జీవితాన్ని సమగ్రంగా అధ్యయనం చేయాలి



ఆంధ్రవిశ్వవిద్యాలయం (**విజయభాను న్యూస్**) : అల్లూరి సీతారామరాజు జీవితాన్ని సమగ్రంగా అధ్యయనం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సూచించారు. మంగళవారం ఉదయం ఏయూలో అల్లూరి జయంతిని పురస్కరించుకుని ఏయూ న్యాయ కళాశాల వద్దనున్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం సెంటర్ ఫర్ అల్లూరిసీతారామ రాజు హిస్టరీ-ట్రైబల్ స్టడీస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అల్లూరి జీవితం, త్యాగం, ధీరత్వం, కష్టాలు వంటివి నిశితంగా పనిశీలించే ప్రయత్నం జరగాలన్నారు. ఆయన జీవితాన్ని చిన్నారులకు పాఠ్యాంశంగా బోధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం, దాతల సహకారంతో ఈ కేంద్రాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. శాసన మండలి మాజీ సభ్యులు పి.వి.ఎన్ మాధవ్ మాట్లాడుతూ మేధావుల వేదికగా నిలచే ఏయూలో అల్లూరి అధ్యయన కేంద్రం ఏర్పాటు కావడాన్ని తాము ఆహ్వానిస్తు న్నామన్నారు. ఏయూకి అనుబంధంగా పనిచేసిన ఏవిఎస్ కళాశాలలో అల్లూరి చదువుకోవడం జరిగిందన్నారు. గిరిజన చైతన్య స్ఫూర్తిగా అల్లూరి సీతారామ రాజు నిలుస్తారన్నారు. అల్లూరితో పాటు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించి, ప్రాణాలు కోల్పోయిన గిరిజనుల కటుంబాలను గుర్తించి, గౌరవించే విధంగా పనిచేయాలని సూచించారు. అల్లూరి పోరాటం ఎందరికో ప్రేరణగా నిలుస్తుందన్నారు. అల్లూరిని పట్టుకుని, నిర్బందించి చంపి, దహనం చేసిన మూడు ప్రాంతాలను గుర్తించి అభివృద్ధి చేసే దిశగా పనిచేస్తున్న విధానాలను వివరించారు. ఏయూలో అల్లూరి కేంద్రం అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కేంద్రం సంచాలకులు ఆచార్య వి.విజయలక్ష్మి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అల్లూరి

## - రాష్ట్రంలో అల్లూరి స్ఫూర్తితో శాంతియుత పోరాటాలు చేయాలి

## - మాజీ మంత్రి, ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధులు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పిస్తూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా గంటా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి అల్లూరి సీతారామరాజు అన్నారు.

అయన జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం అని కొనియాడారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడని అయన మనకు స్ఫూర్తి అని కొనియాడారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ కేవలం 27 ఏళ్ళ యుక్త వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని ఇటువంటి మహానేత దేశభక్తి గల నాయకుని అడుగు జాడలలో మనందరం నడవాలని అయన అన్నారు.

విశాఖపట్నం దక్షిణ నియోజక వర్గ టీడీపి ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి మాట్లాడుతూ పరాయిపాలన నుండి మనలను విముక్తి చేయుట కొరకు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవీరుడు మన్యంపులి అల్లూరి సీతారామరాజు జయంతి మనకు ఆదర్శపాయమని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వివిఎస్ఎన్ మూర్తి యాదవ్, చిక్కాల విజయబాబు, రాజమండ్రి నారాయణ, విల్లూరి చక్రవర్తి, ఈతలపాక సుజాత, వలిశెట్టి తాతాజీ, పి జయరాజు జాన్, కుట్టా కార్తీక్, గొర్రె అప్పారావు, ఓమ్మి పోలరావు, బుచ్చిరామిరెడ్డి, సీఎం రమణ, గొప్ప ధర్మరావు, తమ్మిన విజయ్ కుమార్, సారిపల్లి మహేష్, నడిగట్ల శంకర్రావు, నమ్మి రవికుమార్,వైవివి ఆదినారాయణ, ఉరుకుటి పైడ్రాజు, గనగళ్ళ సత్య, జనార్ధన్ ,ఫారక్, తదితరులు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com